"బాణం" మార్కు కర్పూరం బిళ్లలు మరియు
"రెయిన్‌బో" "RAINBOW" అతి సువాసన గలఅగరుబత్తి
లనే ఎల్లప్పుడు వాడండి.
Manufactured by:-
ANUPAMA INDUSTRIES,
12-14 Kazi Sayed St., Bombay-9.

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS.

ఆంధ్రపత్రిక

Regd. No H. 506 FOUNDER · DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 52. సంచిక 303

టెక్స్‌మో మోటార్లు & పంపులు
Phone: 2347
Grams: Texmotor

ఒక సంవత్సరము గ్యారంటీ
టెక్స్‌మో ఇండస్ట్రీస్, పార్కు రోడ్, విజయవాడ-1

విజయవాడ, మంగళవారం 8-2-1966 THE ANDHRA PATRIKA MORNING 6 పుటలు : 10 పైసలు

శ్రీనగర్ నుంచి జమ్మూకు బయలుదేరిన విమానం అదృశ్యం

ఉన్నతోద్యోగులు, విమాన సిబ్బంది సహా 37 మంది జాడతెలియని స్థితి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7 : ఇండియన్ ఎయిర్ లైన్స్‌కు చెందిన ఒక ఫోకర్ ఫ్రెండ్‌షిప్ విమానం ఈవేళ ఉదయం శ్రీనగర్ నుంచి జమ్ము వెడుతుండగా ఆచూకీ తెలియకుండా పోయింది.

ఢిల్లీ వెళ్ళవలసి ఉన్న ఈ విమానంలో 33 మంది ప్రయాణీకులు, నలుగురు సిబ్బంది వున్నారు ప్రయాణీకులలో 22 మంది జమ్ము వెడుతున్నారు.

కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ జి ఎం సాదిక్ ఈ విమానంలోనే జమ్మునుంచి ఢిల్లీకి బయలు దేరవలసివున్నది.

ఈ విమానం ఉదయం 11.20 గంటలకు శ్రీనగర్‌నుంచి బయలుదేరింది. మిట్టమధ్యాహ్నానికి అది జమ్మూ విమానాశ్రయం దగ్గర దిగవలసింది. అయితే రేడియో సంబంధం పోయినందువల్ల అది ఏమైంది తెలియలేదు.

విమానం ఆచూకీ తెలియకుండా పోయిన వేళ కంటే ముందుగానే అది జమ్మూ చేరవలసిందని ఢిల్లీలోని ఇండియన్ ఎయిర్ లైన్స్ ఆపరేషన్స్ మేనేజర్ తెల్పారు.

కాశ్మీర్‌లో ఈవేళ మేఘాలు దట్టంగా కమ్ముకుని ఉన్నాయి.

ఈ విమానం తప్పనిసరిగా పాకిస్తాన్ భూభాగంలోకి ప్రవేశించి వుంటుందని తాము అనుకోవటం లేదని అధికార ప్రతినిధి అన్నారు.

ఈ విమానంలో 32 మంది ప్రయాణీకులు గాక ఒక పసిపాపకూడ వున్నది. నలుగురు సిబ్బంది వున్నారు. మొత్తం 37 మంది ప్రయాణం చేస్తున్నారు.

ప్రయాణీకులలో ఇద్దరు విదేశీయులు వున్నారు. వారిలో ఒకరు స్వీడన్ దేశస్థులు రెండవవారు సమితికి చెందినవారు.

విమానంలో ప్రయాణం చేస్తున్న వారిలో కొందరు జమ్మూ—కాశ్మీరు ప్రభుత్వం ఉన్నతాధికారులని తెలుస్తున్నది.

నేటి సాయంత్రంవరకు ఆ విమానంలో సంబంధం ఏర్పరుచుకొనేందుకు భారత వైమానిక సంస్థవారు ప్రయత్నాలు కొనసాగిస్తూ వున్నారు.

ఆ విమానపు జాడ తెలుసుకొనేందుకు నేడు హెలికాప్టర్ ద్వారా ప్రయత్నాలు జరి

(మిగతా 5 వ పేజీలో)

ప్రధాని ఆందోళన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7 : శ్రీనగర్ జమ్ము మధ్య పోకర్ ఫ్రెండ్‌షిప్ విమానం జాడతెలియకుండా పోయిందనే వార్త ప్రధాని ఇందిరాగాంధి, రవాణాసంత్రి నంజీవరెడ్డి తీవ్రంగా ఆందోళనచెందారు.

విమానం గురించి వారు పదేపదే వాకబు చేశారు. విమానం కోసరం గాలింపు జరపటానికై వైమానికదళంఉపయోగించటంకొరకు ప్రధాని రక్షణ మంత్రితో చర్చ జరిపారని భావిస్తున్నారు.

———:o:———

రాబర్ట్‌సన్‌పేట, ఫిబ్రవరి 7: ఇక్కడ మైసూరు గనులలో కార్మికులను గనిలోనుంచి పైకి తీసుకొనివెళ్లే లిఫ్టు నస్పెన్షన్ గేర్‌నుంచి విడివడి క్రిందకుపడిపోవడంతో ఆందోళనపడ్డ ఏడుగురు కార్మికులు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. ప్రమాదంగురించి దర్యాప్తు జరుగుతోంది.

చౌకధరల దుకాణాల ద్వారా అత్యావసర వస్తువుల సప్లయి

త్వరలోనే కేంద్రం ఒక నిర్ణయానికి రానున్నదని ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం వెల్లడి

పూనా, ఫిబ్రవరి 7 :

కేంద్రప్రభుత్వాన్ని పదే పదే పెంచకుండా ఉండేందుకు చౌకధరల దుకాణాలద్వారా అత్యావసర వినియోగవస్తువులను సప్లయిచేసే ఎత్తకం విషయమై త్వరలోనే ఒకనిర్ణయం జరుగుతుందని, కేంద్ర ఆహార వ్యవసాయ శాఖామంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడిక్కడ చెప్పారు

పత్రికా విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తూ, వస్తువుల ధరలను తగ్గించటానికి ప్రభుత్వం ఎన్నో ఎత్తకాలను పరిశీలిస్తున్నదనీ, లంటే ప్రస్తుతం వాటిని నిర్దిష్టంగా పేర్కొనటం సాధ్యంకాదనీ ఆయన అన్నారు.

కొరత ఏనలలో నియోగించబడిన కార్మికులకు చెల్లించే వేతనాలను గురించి ప్రస్తావిస్తూ, పాత కోడ్ ప్రకారము క్షామ పరిస్థితులలో ఇచ్చేవేతనాలు మాత్రమే వారికి ఇవ్వబడే నీ, అయితే ఇప్పుడు సవరించిన నిబంధనల ప్రకారము, కార్మికులకు వారు పనిచేసిన వేతనాలలో 90 శాతం లభిస్తుందనీ, కేంద్రమంత్రి చెప్పారు.

ఒక ప్రశ్నకు జవాబిస్తూ, పూర్తిగా పేట్రోల్ వాడిజ్యానికి అనుమతించడానికి ఆలోచనలో చాలా లోపాలున్నవనీ, అలా అనుమతించినందువలన లక్షలు లాభాన్నైనా, కొంగనిల్వలు సంభవిస్తవనీ శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

మహారాష్ట్రలో రాబి ఉద్యమం ఫలప్రదమై రాష్ట్రంలో 10 లక్షల ఎకరాసాగులోకి వచ్చినందుకు ఆయన హర్షం వెలిబుచ్చారు.

పంచాయతీ అధికారులకు విజ్ఞప్తి

ఆహారధాన్యాల అవాంఛనీయమైన హోర్డింగులకు మద్దతుకుండా, ప్రజలకు సక్రమంగా పంపిణీ అయ్యేటందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు పూర్తిగా సహకరించవలసిందిగా, శ్రీ సుబ్రహ్మణ్యం, పంచాయితీ జిల్లాపరిషత్తుల అధికారులను కోరారు.

హోల్సాలర్, రాజారీ, సబ్‌డీలర్, గ్రామంలో కొరత వారణ కార్యక్రమాలను సంబంధించిన సమస్యలను కేంద్రమంత్రి పై విజ్ఞప్తి చేశారు.

గ్రామస్థులు సుత్తెలింటి ప్రసంగిస్తూ వారి కష్టాలను తొలగించటానికి, కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు చేయగలిగినంతా చేస్తామని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

మహారాష్ట్రలో రాబి పంటలు పండించే ప్రదేశాలలో, కరువుపీడిత ప్రాంతాలు చేర్చబడ్డాయి.

ప్రస్తుత పరిస్థితి పరిశీలనుంచి కేంద్ర

పాకిస్తాన్‌లో భూకంపం

కొండగట్లు విరిగిపడి ఐదుగురి స్త్రీల మృతి

క్వెట్టా, ఫిబ్రవరి 7 : పశ్చిమ పాకిస్తాన్‌లో వివిధ ప్రాంతాలలో నేడు సంభవించిన భూకంపం ఫలితంగా ఐదుగురు స్త్రీలు మరణించారు.

ఇక్కడికి 90 మైళ్ల దూరంలోని బర్కాన్ ప్రాంతంలో తీవ్ర భూకంపం సంభవించినట్లు తెలుస్తున్నది.

జాన్‌ద్రాన్ పర్వతశ్రేణులలోని కొండ చరియలు విరిగి దిగువనున్న గ్రామాలపై పడినందున ఇళ్లలో ఉన్న స్త్రీలు మరణించారు. బర్కాన్ ప్రాంతంలోని మూడు గ్రామాలకు తీవ్ర నష్టం కలిగింది.

కరాచీ, ఫిబ్రవరి 7 : పాకిస్తాన్ అధ్యక్షులు అయూబ్‌ఖాన్‌తో సంభాషణలు జరిపే నిమిత్తము, భారత్ హైకమీషనర్ శ్రీ కేవల్ సింగ్ నేటి ఉదయం ఇక్కడినుంచి లర్కానాకు బయలుదేరి వెళ్లారు.

'లూనా-7' సంకేతాల ప్రసారం తిరిగి కొనసాగినట్లు వెల్లడి

'విస్తృత దళ'

మాస్కో, ఫిబ్రవరి 7 : చంద్రమండలంపై నెమ్మదిగా దిగి 48 గంటలసేపు సంకేతాలను పోటోలను విజయవంతంగా ప్రసారముచేయటంలో లూనా—9 కార్యక్రమం ముగిసినట్లుగా నిన్న ప్రకటించినా, తదుపరి అది మరికొంతసేపు ప్రసారాలను కొనసాగించిందని, టాస్ వార్తాసంస్థ వెల్లడించింది.

టాస్ వార్తాసంస్థ ప్రకటించక పూర్వమే ఆ ప్రసారాలను బ్రిటన్‌లోని జోడ్రెల్ బ్యాంకు పరిశోధనాలయంవారు గ్రహించారు. లూనా 9 సంచలనం కానవస్తున్నట్లు వారు వెల్లడించారు.

'లూనా—9' పరిశోధన పరికరాన్ని మైనట్లు క్లుప్తంగా గతరాత్రి ఒక ప్రకటన చేసినా, అది అక్కడే ఉండి ఇంకా కార్యక్రమం కొనసాగిస్తూ ప్రసారాలు చేస్తున్నదని భావించబడ్డ విస్తృతంగా ప్రసారాలు చేస్తుందని జోడ్రెల్ బాంకు పరిశోధనాలయం ప్రధాన శాస్త్రజ్ఞులు శ్రీ బెర్నార్డ్‌లోవెల్ ప్రకటించారు.

గత రాత్రి 'లూనా—9' కార్యక్రమం లయిపోయింది అని రష్యా ప్రకటించిన తర్వాత, అక్కడ నుంచి (చంద్ర మండలం నుంచి) సంకేతాలు అందడం మళ్లీ ప్రారంభి

(మిగతా 2 వ పేజీలో)



తాష్కెంట్ ఒప్పందం నమోదించి పాకిస్తాన్‌లోని సియాల్‌కోట రంగంలో చండా రైల్వే స్టేషన్‌ను మన సైన్యాలు ఖాళీచేస్తున్నప్పటిదృశ్యం

చైనా సైన్యాధికారులపై పార్టీనుంచి విమర్శలు

గత విజయాలు ఆధారంగా సిద్ధాంతరీత్యా సంస్కరణను కొనసాగిస్తున్నారని ఆరోపణ

పెకింగ్, ఫిబ్రవరి 6 :

చైనా సైన్యం ఉన్నతాధికారులు, సంశయానికి తావులేనటువంటి విప్లవాత్మకమైన గత జీవిత విజయాలను ఆధారంగా తీసుకొని భావసంస్కరణలన్నింటిని వ్యతిరేకించడాన్ని "పీపుల్స్ డైలీ" పత్రిక తీవ్రంగా నిరసించింది.

ఉన్నత సైనికాధికారులు తమ ప్రతిష్ఠ కొంత దెబ్బతిన్నప్పటికీ, సిద్ధాంత సంబంధమైన తమ సమస్యలను బాహాటంగా వ్యక్తం చేయాలని పత్రిక విజ్ఞప్తి చేసింది.

ఏ వ్యక్తీ కూడా జీవితం ప్రధమార్థంలోని ప్రశంసల ఆధారంగా ద్వితీయార్థాన్ని గడపలేడని, శాశ్వతమైన భావ సంస్కరణ లేనిదే విప్లవాత్మకమైన యువతరానికి చిరకాలం నాయకత్వం వహించలేరని సైన్యాధికారులను పత్రిక హెచ్చరించింది.

ఈ సందర్భంలో నానకిన్ పట్టణంలోని సైనిక స్థావరంలో జరిగిన సంఘటనను పీపుల్స్ డైలీ ఉదహరించింది. నానకిన్‌లో కమ్యూనిస్టు పార్టీ సమావేశమైనప్పుడు పార్టీ నాయకులు సైనికాధికారులను కొన్ని ప్రశ్నలు అడిగారని, దానిపై రెజిమెంట్ స్థాయిలో గాని, ఉన్నత స్థాయిలో గాని, సైనికాధికారులు తమ జీవితం ద్వితీయార్థంలో విప్లవాన్ని మెరుగు పరచడానికి తమ దృష్టినంతా ఎలా కేంద్రీకరించగలరని ఆ ప్రశ్నలకు సైన్యాధికారులు ప్రశ్న రూపంలోనే జవాబిచ్చారని పత్రిక వివరించింది.

పీపుల్స్ డైలీ పై వ్యాసాన్ని ప్రచురించడంతో చైనాలో కమ్యూనిస్టు నాయకులు, సైన్యంలో కొన్ని వర్గాలకు మధ్య

(మిగతా 2 వ పేజీలో

'వియత్నాంలో అమెరికా గట్టిగా నిలబడాలి'

లేకపోతే మరొకచోట కమ్యూనిస్టులతో సంఘర్షణ తప్పదని జాన్సన్ ప్రకటన

వాషింగ్టన్, ఫిబ్రవరి 7 :

'వియత్నాంలో అమెరికా గట్టిగా నిలబడినైనా నిలబడాలి, లేదా మరొక ప్రాంతంలో కమ్యూనిస్టులతో సంఘర్షణకు లోనుకావాలి' అని అధ్యక్షుడు జాన్సన్ గతరాత్రి ఇక్కడి ప్రకటించారు.

గంటన్నర సేపు నుంచి ఇక్కడకు వచ్చిన దక్షిణవియత్నాం అధ్యక్షుడు లెఫ్టినెంట్ జనరల్ గుయెన్ వాన్ థియు, ప్రధాని వియన్ హూర్ట్ల్ గుయెన్ కావోలకు జాన్సన్ స్వాగతంపలుకుతూ వియత్నాంలో కమ్యూనిస్టులను విజయానికి మరిం అవకాశం కల్పించినట్లయితే, ప్రపంచంలోని ఇతర ప్రాంతాలలో ఇతర దేశాలను అధిగమించుకొనడం వారికి సులువుకాగలదన్నారు.

ఇదే జరిగితే తిరిగి మరొక చోట అధిక వ్యయ ప్రయాసలతో పనిం పోరాడవలసి వుంటుందని ఆయన చెప్పారు.

వియత్నాంలో వెనుదిరిగి రావాలని వాదించే "ప్రత్యేక విజ్ఞప్తిదారులను" గురించి ఆయన ప్రస్తావిస్తూ, అనుభవాన్ని చూడలేనటువంటి, ఆశాభావాన్ని గురించి వినలేనటువంటి బృందానికి వారు చెందినవారని పేర్కొన్నారు.

పదిహేనేళ్ళు దూరంలోని వియత్నాంను ఆయుధాలు లేనటువంటి జాతిగాను, లేదా ఆసియాలోని అల్పసంఖ్యాక సైనికవర్గం ఆయా ప్రాంతాలను స్వాధీనపరచుకొనడానికి ఐరోపాలోని అల్పసంఖ్యాక సైనికవర్గం స్వాధీనం చేసుకొనడానికి లేదా వున్నదని, వారు చేసే వాదాన్ని మనం ఆమోదించజాలమని శ్రీ జాన్సన్ స్పష్టం చేశారు.

"1940 ప్రాంతంలోను 1950 ప్రాంతాలలోను ఐరోపాలో దురాక్రమణ క్రమబద్ధతకి గురిఅయిన దేశాల లక్షణము అమెరికా కల్పించబడి వ్యవహరించింది. ఇప్పుడు ఈ దురాక్రమణ ప్రమాదం ప్రపంచంలోని మరొక ప్రాంతానికి సంభవించింది. స్పష్టంగా తీరనే మనుషులు బానిసలుగా చేయబడే ఈ దురాక్రమణదారుల లక్ష్యం. అందుచేత మన వైఖరి మిట్టపటికీ ఖచ్చితమైనదిగా వుండాలి, అని ఆయన చెప్పారు.

అధ్యక్షుడు జాన్సన్ ప్రసంగానికి జనరల్ థీ సమాధానమిస్తూ, ప్రపంచ శాంతిసాధన కోసం మానవాళి స్వాతంత్ర్యంకోసం రెండు దేశాలు చేస్తున్న కృషి తుదకు విజయం పొందగలదని అభిప్రాయపడ్డారు.

వియత్నాం ఆర్థిక సైనిక అవసరాలను గురించి అధ్యక్షుడు జాన్సన్‌తో చర్చలు జరిపే నిమిత్తం దక్షిణ వియత్నాం నాయకులు ఇక్కడకు వచ్చారు. ఈ మంతనాలు నేడు ఆరంభమవుతాయి.

భారత్, పాక్ మంత్రుల స్థాయి సమావేశం

పాకిస్తాన్ సూచించినఎజెండాపై మంత్రివర్గ ఉపసంఘం చర్చ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7—తాష్కెంట్ ప్రకటనపై చర్చలకుగాను మంత్రుల స్థాయి సమావేశం నిమిత్తం పాకిస్తాన్ ప్రభుత్వం సూచించిన ఆరు అంశాల ఎజెండాపై కేంద్ర మంత్రివర్గ ఉపసంఘం నేడు చర్చించింది.

పాకిస్తాన్ ప్రభుత్వ ప్రతిపాదనకు భారత ప్రభుత్వం ఇంకా సమాధానం పంపలేదు. సంప్రదింపులపై పాకిస్తాన్ ప్రభుత్వంతో తిరిగి సంప్రదింపులు జరిపేందుకు హైకమిషనర్‌ను భారత ప్రభుత్వం ఆదేశించినట్లు తెలుస్తున్నది.

———:o:———

తిరుపతి పురస్కారాలపై పేముబెర్రాల ప్రయోగం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7 : గిన్నీలపై రాష్ట్ర ప్రభుత్వాన్ని కాదనగా ప్రభుత్వం తూర్పులోని హైదరాబాదు ఆసుపత్రిలో ప్రవేశించి పేముబెర్రాలు పోసి చికిత్సలో కొత్తదనం ఫలితంగా సంబంధిత విద్యార్థులు మరణించారు. ఈ విద్యార్థులు సెప్టెంబరులో జరిగిన గాయపడ్డారు.

———:o:———

భక్తగ్రహానికి పంపిన సంకేతాల ప్రతిధ్వని

సోవియట్ ప్రయోగజయం

అలమాటా, ఫిబ్రవరి 7- సోవియట్ యూనియన్ అంగారక గ్రహానికి పంపిన రేడియో సంకేతాల ప్రతిధ్వని [illegible] ప్రయోగశాలలో [illegible] పేర్కొన్నారు.

———:o:———

పతిపక్ష నాయకులతో 11న ప్రధాని సమావేశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7— ఈ నెల 14వ తేదీన పార్లమెంటు భవనంలో ప్రధాని ఇందిరా గాంధీ సమావేశమవుతారని అధికారిక వర్గాలు తెలియజేశాయి. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా ఆదివారం ప్రకటించారు.

న్యూయార్క్ ప్రతి మార్కెట్

న్యూయార్క్, ఫిబ్రవరి 7:	
సిరంజీలు ఫిర	26.65
ముగింపు ధర	26.65

జైపూర్ కాంగ్రెస్ మహాసభ :

తాష్కెంట్ ప్రకటన, ఆహార సమస్యపై ప్రధానంగా చర్చ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7 :

ఫిబ్రవరి 10 వ తేదీన జైపూరులో ప్రారంభం కానున్న అఖిల భారత కాంగ్రెస్ 70 వ మహాసభలో ఆహారపరిస్థితి, తాష్కెంట్ ప్రకటనలపై ప్రధానంగా చర్చ జరుగుతుంది.

ఈ రెండు అంశాలపైన ప్రతిపాదించబడే అధికార తీర్మానాలను ఫిబ్రవరి 9 వ తేదీన కార్యవర్గం పరిశీలిస్తుంది. మరుసటి రోజు 10, 11 తేదీలలో విషయనిర్ణయక సంఘం వీటిని పరిశీలిస్తుంది. ఫిబ్రవరి 12వ తేదీన మహాసభలో ఈ తీర్మానాలను ప్రతిపాదిస్తారు.

భారత, పాకిస్తాన్ సంబంధాలపైన ఒక తీర్మానం, అవినీతి పరిశీలిస్తూ మరొక తీర్మానం గాక, అంతర్జాతీయ పరిస్థితిపైన, ఆర్థిక పరిస్థితిపైన, గాంధి శత జయంత్యుత్సవాలపై పలుపైన తీర్మానాలు పరిశీలించబడగలవని తెలుస్తున్నది.

భారత, పాకిస్తాన్ సంబంధాలపైన చేసే తీర్మానం ద్వారా తాష్కెంట్ ప్రకటనపై లభించే ప్రభుత్వానికి సహకారం చేయవలసిందిగా ప్రధాని శ్రీమతి ఇందిర ప్రజలను కోరగలరని సమ్మతిస్తున్నారు.

జనవరి 13వ తేదీన జరిగిన కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో తాష్కెంట్ ప్రకటనపై చర్చ జరిపి దానిని ఆమోదించినప్పటికీ, ఇప్పుడు అధికార తీర్మానం ప్రతిపాదించటం వలన ఈ విషయంపై మరింత విస్తృతంగా చర్చ జరిగే అవకాశం వున్నది. దీనిపై చర్చను విదేశాంగ మంత్రి స్వరణ్‌సింగ్ ప్రారంభిస్తారు. చర్చలో ప్రధాని కూడ పాల్గొంటారు.

దేశంలో ఆహార పరిస్థితి నెరుక్కొనేందుకు ప్రభుత్వం తీసుకొని చర్యల గురించి ఆహార పరిస్థితిపై తీర్మానం ప్రతిపాదించనుంది కేంద్ర ఆహార మంత్రి సుబ్రహ్మణ్యం వివరించగలరు.

ఉత్తరప్రదేశ్, బీహార్‌వంటి రాష్ట్రాలలో కిరోసిన్ అమలు, సుత్తధాన్య సేకరణ మొదలయిన చర్యలు తీసుకోవాలని పలుకుబడి కలిగిన కాంగ్రెసు వర్గాలు భావిస్తున్నారు.

కాంగ్రెసులో ఐక్యత సాధించేందుకై మహాసభకు హాజరయిన ముఖ్యమంత్రులతోనూ, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులతోనూ కాంగ్రెసు అధ్యక్షుడు చర్చలు జరుపుతారట.

కాంగ్రెసు అధ్యక్షుడు, ప్రధాని, ఇతర నాయకులు ఫిబ్రవరి 9 వ తేదీన విమానంలో జైపూరు చేరుకొంటారు.

మహాసభ కార్యక్రమం

అఖిల భారత కాంగ్రెసు 70 వ మహాసభ కార్యక్రమం ఈ క్రింది విధంగా ఉంటుంది.

ఫిబ్రవరి 9: ఉదయం, సాయంత్రం కార్యవర్గం సమావేశం.

ఫిబ్రవరి 10 : ఉదయం 9.00 గంటలకు పతాకావిష్కరణ, 9.30 గంటలకు అఖిల భారత కాంగ్రెసు సంఘం సమావేశం సాయంత్రం విషయ నిర్ణాయక సంఘం సమావేశం

ఫిబ్రవరి 11 : ఉదయం, సాయంత్రం విషయ నిర్ణాయక సంఘం సమావేశం

ఫిబ్రవరి 12, 13 తేదీలు మహాసభ.

———:o:———

కాశ్మీర్ మంత్రి మీర్ ఖాసిం రాజీనామా

జమ్ము, ఫిబ్రవరి 7 : కాశ్మీరు మంత్రివర్గములో పోర్టుఫోలియో లేని మంత్రి సయ్యద్ మీర్ ఖాసిం నేడు రాజీనామా చేశారు. ఆయన రాజీనామాను కాశ్మీర్ ముఖ్యమంత్రి సాదిక్ ఆమోదించారు.

అత్యవసర పరిస్థితిలో ప్రభుత్వానికి తోడ్పడే నిమిత్తం మంత్రివర్గములో చేరవలసిందిగా నొక్కివక్కాణించినందున, పార్టీ వ్యవహారాలలో పాల్గొనడానికై పదవినుంచి వైదొలగవలసిన్నట్లు శ్రీ ఖాసిం ప్రకటించారు.

బస్సు చెట్టుకు ఢీకొని ముగ్గురి మరణం

కలకత్తా, ఫిబ్రవరి 7 : ప్రయాణీకుల బస్సు దేవ్‌గ్రామ్ సమీపంలో రోడ్డుప్రక్కన ఉన్న చెట్టుకు గుద్దుకుని [illegible] ముగ్గురు మరణించారు. 30 మంది ప్రయాణీకులు గాయపడ్డారు.

6 వ తేదీ ఆదివారం మధ్యాహ్నం గుంటూరులో (సెయింట్ జోసెఫ్) బాలబాలికల హైస్కూళ్ల పరస్పరమత్రీతి ఏర్పడింది. పాకలు కాలిపోగా మిగిలిన గుంజలు, నిర్వాసితులైన విద్యార్థులు.

EDUCATIONAL

"Account Test (Andhra Pradesh) for : Executive Officers Subordinate officers parts I & II; P. W. D., Headmasters Deputy Inspectors Test. Zilla Parishad Account Test. Postal Tuition Offered. Prospectus Free. Apyly to : Account Test institute, Egmore, Madras-8".

ఏజెంట్లు కావలెను

శ్రేష్ఠమైన మా అలంకరణ సామగ్రులు తాళములు, మేజోళ్ళు, పింటెన్ కలములు తమ విరామకాలములో జీతముపైగాని, కమిషన్ పైగాని విరివిగా విక్రయించగల యేజెంట్లు కావలెను. మేము ఉచితముగా పంపు మా వర తులకు, శాంపిల్ పెట్టుకు వేజీ వ్రాయండి. Amarapali Beauty Centre, Dev Nagar; (A. P; T.) Delhi-5

నెలకు రు 350/ సంపాదించండి

రేడియోలు, కుట్టుయంత్రములు, తాళములు ఎలక్ట్రికుపకరణ, ఎంబోస్డ్ వగైరాలకు ఆర్డర్లు పొందుటకై నెలకు రు. 250శాతం &టి. ఎ. లేక కమిషన్‌మీద ఏజెంట్లు పూర్తికాలంలేక విరామకాలంలో పనిచేయుటకు కావలెను. స్థానికులు ఉచితము. రు. 10/85 కు స్పెసిమన్ పంపబడును. Arvind Agencies (AP-10). P. B. 1408, Delhi.

బహిరంగ ప్రకటన

యిందుమూలముగా తెలియచేయడమేమనగ తిర్వూరు రాధాకృష్ణ నిట్టింగు కంపెనీవారు మా పేరులోనే మేమే వారమైనట్లువారివద్ద మేము తీసుకున్నట్లు మా మాదిరిగానే ప్రజలను లిస్టులు(డూప్లికేట్) తీసుకొని ఆంధ్రలో కొన్నిచోట్లనర్డర్సుబుక్కుచేసి,యిచ్చివాయిదాలలో వున్నవారిని పరుకులు పంపకుండా, క్వాలిటీలు చాలా మోసముగా పంపినారని, వాటినష్టపరిహారమునకు మాకు తెలుపక వ్రాసినారు. అటువంటివాటికి మేమెంతమాత్రము జవాబుదారికాదు. మాకున్న సంబంధాలు జనవరి 1 వ తారీఖువరకేవున్న సంబంధాలుతెంచుకొన్నామని గమక అటువంటి మోసములకు లోనుగాకుండ ఎప్పటివలె మా కాదార్లు మాతో సహకరించవలయునని కోరుచున్నాము.

ఇట్లు,

రాధాక్రిష్ణ & సంపనీ,

హై క్లాస్ బనియన్సు మాన్యుఫాక్చరర్సు, కిదిర పర్వార్సు: ఎస్. పి. రాధాక్రిష్ణ, పి. ఎ జనార్దన గుప్త.

ఇండియన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో కావలెను

ఇండియన్ ఆర్డినెన్సు ఫ్యాక్టరీలో అప్రెంటిస్ షిప్ వృత్తులందు చేరుటకై అవివాహితులైన భారత పౌరుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. శిక్షణ వివరములు, మరియు అర్హతలు వగైరా వివరములు యీ క్రింద తెలుపబడినవి :

వయస్సు : తేది 1 జూలై 1966 నాటికి 14 మరియు 19 యేండ్ల మధ్య వుండవలెను. పాఠ్య వయోపరిమితి (1) షెడ్యూల్డు కులములు / తెగల అభ్యర్థులకు 3 యేండ్ల వరకున్ను (2) ప్రభుత్వపు పని నుండి తొలగింపబడిన వారికి ఒక యేడాది వరకున్ను (3) ఐ. టి. ఐ. ట్రెయినీలకు 1½ యేడాది వరకున్ను పొడిగింపబడును.

అర్హతలు : కనీసమైనవి : మెట్రిక్యులేషన్ పరీక్ష లేక దానికి సమానమైన స్థాయివరకు తదివివుండవలెను. కోరదగినవి : సైన్సు ఒక సబ్జక్టుగా మెట్రికులేషన్ ఉత్తీర్ణత.

శిక్షణ కాలము : మూడు యేండ్లు లేక అప్రెంటిస్ చట్టం ప్రకారము కొన్ని వృత్తులకు నియమించబడిన కాలము వరకు.

స్టయిపెండ్: రు.55—1—58మరియు అలవెన్సులు యివ్వబడును. ఐ. టి. ఐ. లేక ఐ. టి. ఐ. మంచి క్రాఫ్ట్సుమన్‌షిప్ సర్టిఫికేట్లు పొందినవారికి నెలకు రు. 56/— పంతున 6 నెల వరకున్ను అటుపైన నెలకు రు. 57/— పంతునగా, మరియు అలవెన్సులున్ను యివ్వబడును.

శిక్షణ యివ్వబడు వృత్తులు : ఫిట్టర్, టర్నర్, మిల్లర్, గ్రైండర్, షేపర్ స్లాటర్, మరియు/లేక ప్లేనర్, బ్లాక్‌స్మిత్, షీట్ మెటల్ వర్కర్, వెల్డర్ (గ్యాస్ ఎలెక్ట్రిక్) ప్లంబర్ మరియు మిల్‌రైట్.

భారీలో 12½% షెడ్యూల్డు కులముల అభ్యర్థులకున్ను, 1% షెడ్యూల్డు తెగల అభ్యర్థులకున్ను కేటాయింపబడినవి.

అభ్యర్థుల ఎన్నికకు ప్రాతిపదిక :—

(ఎ) తేది 17 ఏప్రిల్ 1966న వ్రాత పరీక్ష జరుపబడును.

(బి) ఇంటర్వ్యూ మరియు సైకో టెక్నికల్ టెస్ట్ & పెడెల్ పరీక్షలు, కార్డయిట్ ఫ్యాక్టరీ, ఆరువాంకాడు, నీలగిరీస్ క్లాథింగ్ ఫ్యాక్టరీ, ఆవడి, మద్రాస్ నందు జరుపబడును.

ప్రస్పెక్టస్, మరియు దరఖాస్తుఫారము కావలసినవారు, తమ విద్యార్హతలు, పుట్టిన తేది, తాము వయోపరిమితి పొడిగింపులు ఎంత వరకు పొందుటకు అర్హులైనదీయు తెలుపు వివరములు గల అభ్యర్థనపై జనరల్ మేనేజరు, కార్డయిట్ ఫ్యాక్టరీ, ఆరువాంకాడు, నీలగిరీస్ క్లాథింగ్ ఫ్యాక్టరీ, ఆవడి, మద్రాసు లేక డి. జి. వో. ఎస్., (పర్సనల్ డివిజన్) 18, రవుడన్‌వీధి, కలకత్తా—16 వారి నుండి పొందవచ్చును.

పిర్తిగల ఫారములో ప్రస్పెక్టస్‌లో వివరించినట్లు అర్హతా పత్రములతో దరఖాస్తులు అందుకొనుటకు ఆఖరుతేది 5—3—1966 దరఖాస్తులతో కూడా "పాస్‌పార్టు" (2"X 2½") సుమారు(ఫైజ్ ఫోటోగ్రాఫ్ మరియు రు. 2/— విలువగల క్రాస్డ్ పోస్టల్ ఆర్డరు (షెడ్యూల్డు కులముల మరియు తెగల వారికి రు. 0—50 పైసలు మాత్రము) జత పర్చవలెను. శిక్షణ 1966 జూలై 1వ తేది నుండి ప్రారంభమగును.

విద్యా విషయములు

హోమియోపతి పోస్టు ద్వారా చదివి, M.D.H. Diploma పొందండి. ప్రాస్పెక్టస్ ఉచితం. గవర్నమెంటు రిజిస్ట్రేషన్ కూడ ఏర్పాటుచేయబడినది. వివరములకు వ్రాయండి: Hind Homeopathic College, (A. P.) Sonepat. ("b.)

ప్రయాణ సౌకర్యములు

విమాన, సముద్ర, రైలు ప్రయాణములకు మూడుతరగతి స్లీపర్ తోసహా బుకింగ్ శీఘ్రగా వెంటనే మా చే చేయబడును. గ్రాండ్ ట్రావెల్స్, 81, లింగిచెట్టి వీధి, మద్రాసు-1. పోస్టెంబర్లు: 21442/26682. మా కలకత్తా కార్యాలయము : 35. తారాచంద్ దత్ వీధి, కలకత్తా. పోస్ నెంబర్లు : 342874/347912.

అమ్మకము నోటీసు

3 మైల్డ్‌స్టీల్ టాంకులు కొనుగోలు చేయుటకు ఆసక్తి కోరబడుచున్నవి. టాంకుల వివరములు : 10 Kg (వెల్డెడ్) ఎలిప్టికల్ ఆకారము, మేజర్‌అప్స్ 7అడుగుల 3అంగుళములు. మైనర్ అక్షస్ 4 అడుగుల 9 అంగుళములు. పొడవు 13 అడుగులు 6 అంగుళములు, 3 సమానమైన అరలు కలిగి మొత్తం 10000 లీటర్ల కెపాసిటి కలిగియున్నవి ఇతర వివరములకు సంప్రదించండి మెస్సర్స్. బి శేషగిరిరావు & సన్స్, బందరురోడ్, విజయవాడ—2 పోస్ నెం. 570 ఫోన్ 2481

సి. పి. డబ్ల్యు. డి. నాగపూరు

ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, నాగపూర్ సెంట్రల్ డివిజన్, సి. పి. డబ్ల్యు డి, కటోల్‌రోడ్ నాగపూర్ వారిచే ఈ క్రింది తెలిపిన 1మరియు 2 అయిటములకు వరుసగా 14—2—66 మరియు 16—2—66 తేదీల వరకు టెండర్లు కోరబడుచున్నవి. ప్రతి పనికి ఎదురుగా అంచనా మొత్తము చూపబడినది.

1. ప్రత్యేక మరమ్మతులు:— నాగపూరులో ఎం. ఎల్. ఎ. విశ్రాంతి గృహము నెం. ii కు పైకప్పుకు వాటర్ ప్రూఫింగ్ ఏర్పాటు చేయుట.:— రు. 51920/—

2. హైదరాబాద్ వద్ద సెంట్రల్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్ నిర్మాణము. షెడ్యూల్ : స్టార్మ్‌వాటర్ డ్రెయిన్లు, కల్వర్టులు నిర్మించుట:— రు. 26245/—

టెండర్లు అసిస్టెంట్ ఇంజినీర్, హైదరాబాద్ సెంట్రల్ సబ్‌డివిజన్ నెం. ii సి. పి. డబ్ల్యు. డి., హైదరాబాద్ వారి ఆఫీసు వద్ద అందుకొనబడి తెరువబడును. బ్యాంకర్లు అయిటమునకు టెండరు ఫారము ఖరీదు రు. 5/-ఇతర వివరములకు 2-2-66 మరియు 9—2—66 తేదీ ఇండియన్, టెడ్ జర్నల్స్ చూడవచ్చును. DA—11 (1154)/65

ఉద్యోగుల "లా" విద్యాభ్యాసం

ప్రభుత్వం కాదనదని ముఖ్యమంత్రి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 6 : న్యాయశాస్త్రంలో పట్టాలు పొందినవారు వివిధ న్యాయస్థానాలలో చురుకుగా పనిచేయాలని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

న్యాయశాస్త్ర కళాశాల సాయంత్రం తరగతుల విద్యార్థుల సంఘానికి మొన్నసాయంత్రం ప్రారంభోత్సవం చేశారు. యువ న్యాయవాదులకు యీ రోజులలో సరిగా పనిపాటలు లేకపోవటం తమను ఎక్కువగా కలతపరుస్తున్నదని ముఖ్యమంత్రి అన్నారు.

ప్రతి తాలూకాకు ఒక మునిసిఫ్ మేజిస్ట్రేటు న్యాయస్థానం వుండేటట్లు చేస్తూ ప్రభుత్వం న్యాయశాఖను పునర్వ్యవస్థీకరించటం తమకు సంతోషంగా వున్నదని ఆయన అన్నారు. జాతిపితతోసహా దేశనాయకులందరూ న్యాయశాస్త్ర కోవిదులేనని ముఖ్యమంత్రి అన్నారు.

ప్రభుత్వోద్యోగులు సాయంత్రపు న్యాయశాస్త్ర కళాశాలలో చేరటానికి ప్రభుత్వం ఎట్టి అవరోధాలు కలిగించదని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

సాంకేతిక విజ్ఞాన గ్రంథాల ప్రదర్శనం

ఈ 13 న హైదరాబాదులో ప్రారంభం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 6: అమెరికాకు చెందిన సాంకేతిక విజ్ఞాన గ్రంథాల ప్రదర్శనం ఈ నెల 13 వ తేదీన ఇక్కడ జూబిలీ హాలులో ఏర్పాటై, 27 వ తేదీవరకు కొనసాగుతుంది.

ఇదివరలో ఈ ప్రదర్శన సోవియట్ యూనియన్ యుగోస్లావియాలలో బహు జనావరణ పొందింది. 7 వేల గ్రంథాలు, 325 ప్రత్యేకలు కల ఈ ప్రదర్శనం ఇంజనీరింగ్‌లోని వివిధరంగాలలో అమెరికన్ విద్యాసంస్థల పాండిత్య ప్రకర్షను తెల్పుతోంది పారిశ్రామిక ఇంజనీరింగ్, శిల్పం, ఎలెక్ట్రానిక్సు కాంప్యూటర్ ప్రోగ్రామింగ్, అంతరిక్ష పరిశోధన, సముద్రశాస్త్రం, వైద్యం, పట్టణ ప్రణాళికలు, ప్రజారోగ్యం వ్యాపారనిర్వహణ మొదలైన విషయాలకు సంబంధించిన గ్రంథాలతో పాటు భౌతిక రసాయనిక, గణితాది శాస్త్ర గ్రంథాలు కూడా ఇందులో ఉన్నాయి.

ఇంతకు ముందు మన దేశంలో ఈ ప్రదర్శన ఢిల్లీ, బొంబాయి, బెంగుళూరు పట్టణాలలో ఏర్పాటు అయింది. హైదరాబాద్‌లో కార్యక్రమం పూర్తి అయ్యాక దీనిని మద్రాసుకు తరలిస్తారు.

భారతీయ నాట్య సంఘం అధ్యక్ష పదవి

శ్రీమతి కమలాదేవి చటోపాధ్యాయ ఎన్నిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 6: శ్రీమతి కమలాదేవి చటోపాధ్యాయ భారతీయ నాట్య సంఘానికి నేడు అధ్యక్షురాలుగా ఎన్నికయ్యారు

శ్రీ ఎం. ఆనందం ఈ సంఘానికి ఒక ఉపాధ్యక్షుడుగాను, శ్రీమతి శారదాదేవి ప్రధాన కార్యదర్శిగాను,శ్రీ నె. ఆర్. కృష్ణన్ సంయుక్త కార్యదర్శిగాను ఎన్నికయ్యారు.

భారతీయ నాట్య సంఘం 14 వ వార్షిక సభ నేటి సాయంత్రం ఇక్కడ పూర్తి అయింది

తెలుగులో రెండు ఉత్తమ గ్రంథాలు

రాష్ట్ర సాహిత్య అకాడమీచే పోటీ ఏర్పాటు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 6: 'తెలుగులో ఉత్తమ గ్రంథాలకు బహుమతులిచ్చే పథకం క్రింద 1965—66 సంవత్సరంలో ఈ తిగువ విషయాలపై వెలువడే రెండు ఉత్తమ గ్రంథాలకు రు 2 వేలు చొప్పున బహుమతులివ్వాలని ఆంధ్ర ప్రదేశ్‌సాహిత్య అకాడమీ నిర్ణయించుకున్నది:తెలుగుసంస్థానాలు(విజయనగర సంస్థానం మినహా) జమీందారీలు—సాహిత్య పోషణ, తెలుగుభాష, సాహిత్యాలపై ఉర్దూ, పర్షియన్ భాషల ప్రభావం.

పోటీలో పాల్గొనదలచినవారు 1966 డిసెంబరు31 వ తేదీలోగా తమ గ్రంథాలు సంపుకోవాలి, ఇతర వివరాలు అకాడమీ కార్యాలయానికి వ్రాసి తెలుసుకోవచ్చు.

శ్రీమతి పిల్లలమర్రి సుశీలామహాలక్ష్మి మృతి

గుంటూరు, ఫిబ్రవరి 5 : ప్రముఖ సాహిత్యవేత్త శ్రీ పిల్లలమర్రి వేంకట హనుమంతరావు సతీమణి శ్రీమతి సుశీలా మహాలక్ష్మి ఇక్కడ పట్టాభిపురంలో తమ స్వగృహంలో కాలధర్మం చెందారు. ఆమె వయస్సు 43 సంవత్సరాలు. ఆర్గురు కుమార్తెలు, ఒక కుమారుడు. ఈమె కవియిత్రి.

ఆవార్య కురువగంటి సీతారామభట్టాచార్యులు గారి కుమార్తె.

కేరళ ప్రజలకోసం ఢిల్లీ సమీపంలో ఎస్. నిజలింగప్ప, జగజీవన్ రామ్, సి. సుబ్రమణ్యం, ఎస్. కె. పాటిల్, వి. వి. గిరి, నాయర్, కృష్ణమాచారి సభ్యులు ఒక నెల 3 వ తేదీ. ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి 4 బస్తాల బియ్యం సమర్పిస్తున్న దృశ్యం.

రాష్ట్ర వార్తలు

గుంటూరులో యంగ్‌మెన్స్ క్లబ్

ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం

గుంటూరు, ఫిబ్రవరి 4 : "ప్రపంచంలో ఉన్నవారిపై బాధ్యత ఎక్కువ. భవిష్యత్తులో దేశాభివృద్ధి బాధ్యతలన్నీ వారే నిర్వహించాలి. అందుకు తగ్గట్టు వారు సంఘాలు పెట్టుకోవచ్చు. చర్చలు జరుపుకోవచ్చు. క్రీడా కార్యక్రమం నిర్వహించుకోవచ్చు. కాని వారి కార్యాలయాన్ని మాత్రం పవిత్రమైన ఆలయంగా, సుందర మందిరంగా, అభివృద్ధి సాధనకు నిలయంగా రూపొందించుకోవాలి. చిలిపి పనులు చేసే వయస్సు వీరిది. ఎట్టి అనుమానాలకు తావివ్వకుండా వీరు తమ కార్యక్రమాలు నిర్వహించుకోవాలి." అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి యీ రాత్రి ఇక్కడ లక్ష్మీపురం ప్రాంతంలో యంగ్‌మెన్స్ క్లబ్ ప్రారంభోత్సవం చేస్తూ పెర్కొనారు. ఈ క్లబ్‌కు దీర్ఘకాల కౌలుపై కార్యాలయ భవన నిర్మాణానికి స్థలం సేకరించి పెట్టిన మాజీ పురపాలక సంఘ అధ్యక్షులు శ్రీ చేబ్రోలు హనుమయ్యనిత్రవటాన్నికూడా ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. "శ్రీ హనుమయ్య అనుభవం గల వ్యవసాయదారుడు, సమర్థతగల వ్యాపారస్తుడు, దక్షత గల పరిపాలకుడు" అని ప్రసంశించారు.

"స్వయం అభివృద్ధి, స్వయం సామర్థ్యం, సంఘీభావం, సమైక్యకృషి వర్గ, మత, కుల రహిత సహోదరత్వం సాధించటమే మీలక్ష్యంగా ఉండాలి. మీ కృషిని నేను గమనిస్తూ ఉంటాను. మీ అభివృద్ధిని ఆకాంక్షిస్తూ ఉంటాను" అన్నారు ముఖ్యమంత్రి.

శ్రీ జె. రాధాకృష్ణమూర్తి స్వాగతం చెప్పారు. శ్రీఆర్. వి. శేషాజి ముఖ్యమంత్రికి, శ్రీ హనుమయ్యకు పుష్పమాలలు సమర్పించారు. శ్రీ ఆర్. వి. బి. శంకర్ వందన సమర్పణ చేశారు.

ఆదిభట్ల నారాయణదాసు జయంతి

తెనాలిలో ఉత్సవాలు

తెనాలిలో జనవరి 26 నుంచి శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో గుంటూరు మండలి హరికథా గానకళా పరిషత్ వారి యాజమాన్యాన యిటీవల మూడు రోజులపాటు శ్రీ మదజ్జాడ అదిభట్ల నారాయణదాసు జయంతి ఉత్సవములు జరిగినవి. ఆంధ్ర దేశంలోని ప్రసిద్ధిగాంచిన హరికథలు పండిత ఉపన్యాసములు జరిగినవి. ఆంధ్ర ప్రదేశ్ కథా గానకళా పరిషత్తు గుంటూరు మండలి హరికథా గానకళా పరిషత్తు పర్వ పర్వ సమారోహములు జరిగినవి. ఆంధ్రప్రదేశ్ కథాగాన కళాపరిషత్తు అధ్యక్షులు శ్రీ పాతూరు మధుసూదనరావు అధ్యక్షత వహించిరి. నారాయణదాసు జీవిత విశేషాలను గూర్చి కర్నూలు శ్రీ నెలిట్ల వారాయణ, అమ్మలపత్యనాథం, వాజపేయూజల వెంకటేశ్వర శాస్త్రి మొదలగువారు మాటాడిరి.

రెండవ రోజు శ్రీ ఎస్. వి. శేషయ్య అధ్యక్షతను సభ జరిగినది. తెనాలి ఆర్. డి. వో. శ్రీ ఆకెళ్ల పద్మనారాయణమూర్తి సభను ప్రారంభిస్తూ హరిదాసుల బాధ్యతలు గురుతరమైనవని వారు సరియైన పంథాలో నడిచి ప్రజలమన్ననలను చూరగొనాలని నుడివిరి.

తలపండ్లు మైనపాటి నరసింహారావు భాగవతారిగాన్ని భక్తరు శాల్యతో పన్నాలించిరి. శ్రీ జమ్మలమడక మాధవరామశర్మ గారు మాట్లాడిరి.

గుంటూరు మండలి హరి కథాగాన కళా పరిషత్తు అధ్యక్షులు శ్రీ విద్యా దానకర్ణ తెల్లాకుల వెంకటేశ్వర్లు గుప్తగారు వందనము సమర్పించిరి.

మూడవరోజు ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ అధ్యక్షులు శ్రీ వసంత సూర్యచంద్రరావు అధ్యక్షతను సభ జరిగినది. పరిషత్ అధ్యక్షులు శ్రీ పాతూరి మధుసూదనరావు సభను ప్రారంభించిరి. శ్రీ తిరువయ్యూరు రామారావు భాగవతార్ స్వాగతం చెప్పారు. గుంటూరు మండల కథాగానకళా పరిషత్తు అధ్యక్షులు శ్రీ తెల్లాకుల వెంకటేశ్వర్లు, శ్రీ సూర్యచంద్రరావు సన్మాన పత్రం సమర్పించారు. శ్రీ సూర్యచంద్రరావు మాట్లాడుతూ యుగయుగాలుగా కథాగానం చేయడం జరుగుచున్నదని మానవుని సంస్కృతి పరునిగా చేయడమే హరికథకుల కర్తవ్యమిరి. కార్యదర్శి వందన సమర్పణతో జయంత్యుత్సవాలు ముగిసినవి. (స్వ. వి)

సతెనపల్లి తాలూకా యన్. జి. ఓ. ల మహాసభ

సత్తెనపల్లి, ఫిబ్రవరి 7 : ఈ తాలూకా నాన్‌గజెటెడ్ ఉద్యోగుల మహాసభ యిటీవల ఇనట తాలూకా ఫీస్ అవరణలో తూర్పు కృష్ణా యన్. జి. వో. సంఘ కార్యదర్శి శ్రీ వి. వి. యస్. సోమయాజులు అధ్యక్షతన జరిగినది.

గుంటూరుజిల్లా సంఘ కోశాధికారి శ్రీ పి. వి. శ్రీనివాసులు లోజుకు లోజుకు పెరిగిపోవుచున్న జీవితావసర వస్తువుల ధరల కనుగుణ్యంగా వేతనాలను, అలవెన్సులను పెంచవలసినదని ఎన్నాళ్ల నుండియో మనసంఘం చేయుచున్న ఆందోళనను ఖాతరు చేయనందున గత్యంతరం లేక రాబోవు ఫిబ్రవరి 9వ తేదీ నిరసన దినం జరుపుటకు నిశ్చయించుకొంటిమనియూ దీనిని జయప్రద మొనరించవలసినదిగా విజ్ఞప్తి చేసిరి.

గుంటూరు జిల్లా సంఘ శాఖకార్యదర్శి శ్రీ యం. దక్షిణమూర్తి సానుభూతి వాక్యాలతో ఎంతకాలమని గడుపు గలమనియూ, ఈ మనుగడ పరిస్థితులన్నియూ ప్రభుత్వ దృష్టికి వచ్చునట్లుగా ఫిబ్రవరి 9వ జరుగబోవు నిరసన దినం జరుపుట తప్పనిసరి అయినదని నుడివిరి.

తాలూకా సంఘ అధ్యక్షులు శ్రీ యం. వెంకటరమణ కృతజ్ఞతాభి వందనాలతో సభ సమాప్తమైనది.

రాయలసీమలో పైరుల పరిస్థితిపై పునఃపరిశీలన

ముఖ్యమంత్రికి లక్ష్మణదాసు, బాలిరెడ్డిగార్ల విజ్ఞప్తి

హైదరాబాదు, ఫిబ్రవరి 6 : రాయలసీమలో పైర్ల పరిస్థితిని ఇల్లా ఉద్యోగుల నుండి పరిశీలన నివేదికలను తెప్పించి పునః పరిశీలన చేయుంచాలని ముఖ్యమంత్రి శ్రీకాసు బ్రహ్మానందరెడ్డిని శాసన సభ్యుడు శ్రీలుకలాపు లక్ష్మణదాసు ఆంధ్రప్రదేశ్ రైతు కాంగ్రెసు కన్వీనరు శ్రీ సి. బాలిరెడ్డి కోరారు.

శ్రీ లక్ష్మణదాసు, శ్రీ బాలిరెడ్డి పైర్ల స్థితిని గ్రామీణ ప్రజల దుస్థితిని గూర్చి స్వయంగా తెలుసుకొనుటకు ఇటీవల రాయలసీమ జిల్లాల్లో పర్యటించారు.

బుధవారం నాడు ముఖ్యమంత్రికి సమర్పించిన నివేదికలో రాయలసీమలో ప్రతిచోట రివెన్యూ అధికారుల ప్రేరణతో పైర్ల నివేదికలను సరిగా తయారు చేయలేదని, ఇది తీవ్రమైన విషయమనీ విజ్ఞప్తిలో వారు తెలియ జేశారు. పంట దిగుబడి, వ్యవసాయ పరిస్థితులపై తప్పుడు నివేదికల ద్వారా ప్రజల బాధలు తగ్గవనీ, అటువంటి నివేదికల ఆధారంగా క్షామ ప్రాంతం ప్రజల బాధలను అంచనా వేయడం ప్రజా ప్రభుత్వానికి తగదని వారు చెప్పారు.

అనేక గ్రామాలలో త్రాగేందుకు నీరు, నుత్రగాసం కొరతగా ఉన్నదనీ, లక్షలాది మైనరు ఇరిగేషన్ వెరువులు మరమ్మతులు లేకుండా పడిఉన్నాయనీ, కొన్నిచోట్ల మైనరు ఇరిగేషన్ వెరువులకు నీరు అందక ఆయకట్టుదార్లు నిస్సహాయ స్థితిలో ఉన్నట్లు కూడా ఆ విజ్ఞప్తి తెలుపుతోంది.

విజ్ఞప్తిలో వారు ఇంకా ఇలా తెలియజేశారు : పరిస్థితిని పునః పరిశీలన చేయుంచి బాధనుండి ప్రజలను విముక్తి చేయాలి. పెన్నారు చిత్రావతి నదీ మండలం వెంబడి భూగర్భ జల వినియోగం గూర్చి యోచించాలి. గండికోట, తొగురుపేట, మధ్యరకం ప్రాజెక్టులు రెంటినీ వెంటనే మంజూరు చేయాలి. ఆయకట్టుదార్లు అవసరాలు తీరక ముందే నెల్లూరుజిల్లా, పెన్నారుడెల్టాలో రెండవ పైరుకు కె. సి. కాలవ నుండి అక్రమంగా నీటి మళ్లింపు విషయంలో చర్య తీసుకోవాలి.

శాశ్వతంగా క్షామం నివారించుటకు చట్టం ద్వారా హోర్డును ఏర్పాటు చేయాలని ప్రత్యేక క్షామ నిధి నిధికి రు. 200 కోట్లు మంజూరు చేయించాలని వీరు ముఖ్య మంత్రిని కోరారు. ప్రతి పంచాయితీ ప్రాంతంలో చౌక దుకాణాలను పారంభించాలని, ప్రత్యేకంగా ల్యాండ్ రివెన్యూ, సెస్సుల రెమిషన్ ఇచ్చి బకాయిల వసూళ్లను వాయిదా వేయించాలని కూడా వీరు కోరారు.

జపాన్ భారత్‌ల మధ్య సహకారం

అధికార్ల స్థాయిలో మార్చిలో సంప్రదింపులు

టోక్యో, ఫిబ్రవరి 7: వచ్చే నెల ప్రారంభంలో తొలిసారిగా జపాన్ భారత దేశాల మధ్య న్యూఢిల్లీలో అధికారుల స్థాయి సంప్రదింపుల సమావేశం ఒకటి జరుగగలదని జపాన్ విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు ప్రకటించారు.

న్యూఢిల్లీలో జరుగబోయే యీ సమావేశం జపాన్, ఆఫ్రికా దేశాలమధ్య లేదా జపాన్ ఆసియా దేశాలమధ్య గాని జరుగబోయే తొలి సమావేశం అని ఆ ప్రతినిధి అన్నారు.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

మద్రాస్, ఫిబ్రవరి 7 : సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌కు 1965 డిసెంబరు 31తో అంతమైన సంవత్సరానికి నికర లాభం రు. 226,99,154.50లు తేలింది. నిరుటి తేలాకు మొత్తము రు. 99,655.36తో కలిపి ఇది రు. 2,27,98,809.86లు అయింది. 1965 జూన్ 30తో అంతమైన అర్ధ సంవత్సరానికివాటాకురు.2.40 చొప్పున డివిడెంట్లుకు రు. 45,65,738.40 లు, రిజర్వుల్రింద బదిలీకి రు. 45,40,000లు, స్పెషల్ రిజర్వు నిధిక్రింద బదిలీకి రు. 4 ,00,000లు కేటాయించారు. సిబ్బందికి బోనస్‌కులోబడివిగిలినరు.93,9 ,071.46 ముందుకు జమకట్టారు. 1965డిసెంబరులో అంతమైన అర్ధ సంవత్సరానికి వాటాకు రు. 2.60 చొప్పున డివిడెంటు చెల్లించాలని సంకల్పించి, అందు నిమిత్తము రు. 49,46,874.40 కేటాయించారు.

కాంగ్రెసు కార్యకర్తల బాధ్యత :

శ్రీ దివాకర్ వుద్బోధ

విజయవాడ, ఫిబ్రవరి 7 : 'గాంధీజీ శత జయంతి ఉత్సవం దగ్గిరికి వస్తున్నది. ఈ లోపుగా ప్రజలందరికీ ఆయన సిద్ధాంతాలు, ఆశయాలు, జీవిత విశేషాలు తెలియచెప్పాలి. ఇంటింట వారి వాణి వినిపించాలి వారి జీవిత పథాన్నే మనం కూడా నడిచి వారి ఆశయ సిద్ధికి దోహదం చేయాలి" అని పార్లమెంటు సభ్యులు శ్రీ ఆర్. ఆర్. దివాకర్ యీ రోజు మధ్యాహ్నం యిక్కడ సిటీ కాంగ్రెసు కమిటీ ఆధ్వర్యాన ఆంధ్రరత్న భవనంలోని శ్రీ భావ నారాయణ హాలులో కాంగ్రెసు కార్యకర్తల సభలో ప్రసంగిస్తూ విజ్ఞప్తి చేశారు.

కమిటీ అధ్యక్షులు శ్రీ జి. ఎన్. రాజు అధ్యక్షత వహించారు. డా. కె. ఎల్. రావు కూడా ప్రసంగించారు. ఉపాధ్యక్షులు శ్రీరాయిని రాములు వందన సమర్పణ చేశారు.

—:o:—

(ఆంధ్రపత్రికకు ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 7—ఫిబ్రవరి రెండవ తేదీన కడప జిల్లాలోని వణ్ణేపల్లిలో ఒక బావి త్రవ్వుతుండగా జరిగిన ప్రేలుడు ప్రమాదంలో ఒక వ్యక్తి మరణించాడనీ, మరొక వ్యక్తికి గాయాలు తగిలాయనీ నేడు ఇక్కడకు అందిన వార్తవలన తెలుస్తున్నది.

ఈ బావిని త్రవ్వటానికి ప్రేలుడు పదార్థాలు వుపయోగించారని తెలుస్తున్నది.

ఉపాధ్యాయుల శిక్షణపై జాతీయ విధానం ఉండాలి

—శ్రీమతి వైలట్ ఆల్వా సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7 : దేశంలో సుశిక్షితులైన ఉపాధ్యాయ బృందాలను తయారు చేసేనిమిత్తం ఒకటిక్కటి జాతీయవిధానం ఒకటి రూపొందింపబడాలని, రాజ్యసభ ఉపాధ్యక్షులు శ్రీమతి వైలట్ ఆల్వా నేడిక్కడ సలహా యిచ్చారు

దేశంలో విద్యావిపుద్ధి కార్యక్రమాలు విజయవంతం కావాలంటే ఉపాధ్యాయుల "శిక్షణ పద్ధతులకు" అత్యధిక ప్రాధాన్యత యివ్వనిదే అసాధ్యమని ఆమె అన్నారు.

స్త్రీ విద్యకు సంబంధించిన జాతీయ మండలి 8వ వార్షికోత్సవానికి ప్రారంభోత్సవం చేస్తూ శ్రీమతి వైలెట్ ఆల్వా పాటశాలలు ఎక్కువవుతూ ఉన్న దశలో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు లేకపోవడం చాలా విషమ పరిణామాలను యిస్తుందని అన్నారు.

ఆమె యిలా అన్నారు : "బాల బాలికలకు చక్కని శీలసంపదనిచ్చేటందుకు అధ్యాపకులకు మంచి శిక్షణయే గాక వారికి సమాజంలో ఉత్తమ ప్రతిపత్తిని కూడా కల్పించడం అవసరం అంతేకాదు వారికి ఉద్యోగాల రక్షణ భద్రతలు కూడా ఉండాలి.

"ఉపాధ్యాయుల శిక్షణకు సంబంధించి జాతీయ మండలి వేరే ఒకటి ఏర్పాటు అయినా మంచిదే" నని ఆమె అన్నారు.

ఈ మండలి చైర్మెన్ అయిన శ్రీమతి రజ్జాతరన్ 'విద్యాస్థాయి పడిపోడానికి శిక్షణ పొందని ఉపాధ్యాయుల నియామకం, శిక్షితులైన ఉపాధ్యాయులు లేకపోడం కారణం" అని పేర్కొన్నారు.

"ఉపాధ్యాయ శిక్షణకు కూడా "కరస్పాండెన్స్‌కోర్సు"(పోస్టుద్వారా శిక్షణ)లనుఉంచడం మేలు" అని ఆమె అన్నారు.

స్త్రీ విద్యకు సంబంధించిన జాతీయ మండలి 8వ వార్షికోత్సవ సందర్భంగా నేడు జరిగిన సమావేశంలో శ్రీమతి ఇందిరాగాంధి ప్రధాని పదవికి ఎన్నికపట్ల హర్షం ప్రకటిస్తూ ఒక తీర్మానం చేశారు.

ఈమె ఎన్నిక స్త్రీలకు యువతకు నిజమైన విజయ మని ఆ తీర్మానం పేర్కొన్నది. శ్రీ శాస్త్రి మరణానికి సంతాప తీర్మానాన్ని కూడా యీ సమావేశం చేసింది.

శ్రీమతి శరన్ స్త్రీ విద్యావిపుద్ధి ప్రత్యేక కార్యక్రమానికి ఉన్న కేటాయింపులు 266 లక్షల నుంచి 211 లక్షలకు మేరకు తగ్గించడం పట్ల తమ విచారం వ్యక్తపరిచారు.

ఈ సమావేశాన

రష్యా, చైనాల విషమ పరిస్థితి

ఉభయ దేశాలు సంబంధాలు త్రెంచుకోగల దశ ఆసన్నం?

లండన్, ఫిబ్రవరి 6:

త్వరలో చైనాతో తెగ తెంపులు చేసుకోవాలికి రష్యా సన్నాహం చేసుకుంటున్నట్లు ఇక్కడకు మాస్కో నుంచి వస్తున్న వార్తలవలన తెలియవస్తున్నది.

ఇటువంటి వార్తలను 'న్యూస్' పత్రిక కూడా ప్రకటించింది. వచ్చే నెలలో సోవియట్ కమ్యూనిస్టుల 23 వ మహాసభ జరుగబోతున్నది. ఆ సందర్భాన్ని పురస్కరించుకొనిన వార్తలను ప్రకటిస్తూ చైనా రష్యా తగాదాలు ఇప్పుడు పూర్వంకన్నా మోసమైన దశలో పడివాయని, అందులో అనుమానం ఏమీ లేదని న్యూస్ పత్రిక వ్రాసింది.

ఈ తగాదా యీ స్థితిలోకి వచ్చిందని రష్యా నాయకులు తమ పార్టీ సభ్యులకేగాక, బయటి ప్రపంచానికి కూడా తెలియజెప్పాలని నాయిస్తున్నారు. ఇక చైనాను అరమరికలు లేకుండా విమర్శించడానికి తాము సన్నద్ధపడుతున్నట్లు, సర్వ ప్రపంచమునకు తెలియాలని రష్యా నాయకులు కోరుకుంటున్నారు అని కూడా న్యూస్ వ్రాసింది.

రష్యా చైనాల మధ్య సంబంధాలు తెగ తెంపులు కాగలవనే వదంతులు ఇప్పటికీ అప్పటివలెనే ప్రచారం అవుతూ ఉన్నాయి. ఈ ఉభయ దేశాలమధ్య పరిస్థితి సంబంధాలు తెగిపోయేంతవరకు వచ్చినట్లు ప్రపంచ రాష్ట్రాలకు అనుమానం కల్గిన దగ్గరనుంచి, ఈ వదంతులు మరింత ఇనిగా వ్యాప్తిలోకి రావడం ప్రారంభించాయి.

అయితే ఈ వ్యవహారం దవుత్య సంబంధాలను త్రెంచుకోవడం దాకా పోతాయా, పోవా అన్నది— అటు మాస్కోనుంచి, ఇటు పెకింగ్‌నుంచి వచ్చే వార్తలమీద ఆధారపడుతూ వచ్చింది. చైనా ఏదో తప్పు చేసింది రష్యా పెకింగ్‌ను నిందించడం, కమ్యూనిజంకు రష్యా ద్రోహం చేస్తున్నదని చైనా కారాలు మిరియాలు నూరడం ఇట్లా యీ వ్యవహారం నడుస్తూ వచ్చింది. అయితే మధ్య మధ్య ఈ విషయాలు శాంతియుతంగా పరిష్కారం కాగల వార్తలు కూడా ఈ ఉభయ శిబిరాలనుండి బహిర్గతమై ప్రచారంలోకి వస్తూవచ్చాయి.

అయితే ఇప్పుడు యీ వ్యవహారం విషమ స్థితికి వచ్చిందని చెప్పడానికి తగు కారణం కన్పిస్తూ ఉండటట్టే ఇక్కడ ఇప్పుడు ఈ సంబంధాలకు సంబంధించిన ఇట్టి వార్తలు బయలుదేరుతున్నాయి. రష్యాలో ఇప్పుడు పార్టీ సమావేశాలు జరుగుతున్నాయి. ఈ సమావేశాలలో ఒక రహస్య పత్రంపై తర్కాలు సాగినట్లుగా తెలుస్తున్నది. ఈ రహస్య ప్రతిని సోవియట్ నాయకులు ఇంకా బయట పెట్టలేదు. పాశ్చాత్యదేశాల విశ్లేషకులకు ఎవ్వరికీ ఇవ్వలేదు. కాని అవలు అనూహ్యని అందజేస్తూ కొన్ని కొన్ని వార్తలను మాత్రం విడుదల చేస్తున్నారు. ఆ వార్తలను బట్టి ఆ విశ్లేషకులు పరిస్థితి ఇది అని అర్థం చేసుకోగల్గుతున్నారు.

ఇప్పుడు రష్యాలో స్థానిక కమ్యూనిస్టు పార్టీలు చర్చిస్తున్న రహస్య పత్రాన్ని గూర్చి వ్రాస్తూ, లండన్ న్యూస్ ఆ పత్రం చైనా దుశ్చేష్టల జాబితాలాగా వున్నట్లు తోస్తున్నదని వివరిస్తున్నది.

చైనా రష్యా పరిపాలనలో పెకింగ్ అతిక్రమణలు, దురాక్రమణ సంఘటనలు అధికం చేస్తున్నది. ఏ ప్రాంతంలో చైనా యీ అమాయిత్యాలు జరుపుతున్నదో ఆ ప్రాంతం రష్యాకు ముఖ్యమైనది. అక్కడ శాంతిభద్రతలు రష్యాకు చాలా ముఖ్యం. అందువల్ల చైనా పాల్పడుతున్న యీ దుశ్చర్యలు రష్యను చికాకు పెడుతున్నాయి.

ఇంతవరకు చైనాతో పడుతూ వచ్చిన తగాదాలో రష్యా నాయకులు చైనా పాల్పడుతున్న యీ దుశ్చర్యలను తక్కువ చేసి చెబుతూ వచ్చారు. కొన్ని సందర్భాలలో వాటి ప్రసక్తి అంటూ లేకుండా కూడా చేస్తూ వచ్చారు. కాని, ఇప్పుడు సోవియట్ కమ్యూనిస్టు పార్టీ సమావేశాల దగ్గరలోకి వస్తున్నకొద్దీ చైనాతో తగాదాలో యీ భాగాన్ని రష్యా వాదులు ఎక్కువ చేస్తున్నారు.

రష్యాలో చర్చింపబడుతున్నరహస్యపత్రంలో చైనాతో తగాదా లక్షణాన్ని గురించి ఇంకో ముఖ్య విషయం కూడా ఉన్నట్లు తెలుస్తున్నది. తమ మధ్య తగాదాను కమ్యూనిస్టు మధ్య సిద్ధాంతాలను గురించిన వివాదపరిధిలో ఉంచకుండా, సోవియట్ రాజ్యాల మీద తాము పాటిస్తున్న పోరాటం క్రిందకు మారుస్తున్నది. ఈ ఉభయ దేశాలమధ్య సాగుతున్న వివాదంలో వచ్చిన యీ పరిణామాన్ని కూడా సోవియట్ నాయకులు వెనుకటి వెనుకటిగా బయట పెడుతున్నారు. దీనిని బట్టి ఇప్పుడు ఈ తగాదా విషమస్థితిని చేరినట్లు రష్యన్‌లు భావిస్తున్నారని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

అయితే ఇక్కడ ఇతర దేశాల కమ్యూనిస్టు పార్టీలు ఈ విషయాన్ని గురించి ఏమి అనుకుంటున్నది రష్యాకే, ఇంకా పిలవలు అయినట్లు తోచడంలేదు. ఇది ఒక్కటే ఇక్కడ అజ్ఞాత విషయమై, ఈ పరిస్థితి గురించి అంత విషయాన్నిఅంతు పట్టకుండా చేస్తున్నదే

—:o:—

చవాన్ మాతృమూర్తి అస్థినిమజ్జనం

అలహాబాద్, ఫిబ్రవరి 6: రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్ వేకిక్కగ త్రివేణి సంగమంలో వేదమంత్రాల మధ్య తన తల్లి అస్థికలను, నిమజ్జనం చేశారు.

ఆంధ్ర రాష్ట్ర సాంస్కృతిక సంబంధాల పెంపుదల నిమిత్తం ఏర్పడిన క్రొంగ్ అధ్యక్షులు రాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రి 2, 3 తేదీలలో హైదరాబాద్‌లో రవీంద్ర భారతిలో ప్రదర్శనలు యిచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ సమాచారశాఖ ఏర్పాటుచేసింది.

ఆర్థిక వ్యవస్థ

(4 వ పేజీ తరువాయి)

రాష్ట్రప్రభుత్వాలు పంపిన ముసాయిదా పథకాలు ప్రణాళికాసంఘం సూచనల మేరకు లేవని తెలుస్తున్నది. దీనికి కారణ మేమిటంటే, ఈ సూచనలు అందకముందే రాష్ట్రప్రభుత్వాలు తమ ముసాయిదాలను పంపాయట.

అల్పకాల పరిష్కార మార్గం మరొకటి పనికరదు. అంటే, ఆలోచనలో తలూరయిన పథకాల నుంచి పాక్షికంగా పనికి వచ్చేటట్లు ప్రయోజనాలు పొందటం. ఉదాహరణకు నీటిమరుల విషయంలో తృతీయ ప్రణాళిక ఆఖరుకు మాటికి 80 వందలను మాత్రమే వినియోగించుకునే అవకాశం వున్నదట. రాజస్థాన్‌లో కొన్ని జలాశయాలు కాలువల త్రవ్వకంలో రెండు మొదలు 13 సంవత్సరాల వరకు విలంబన జరుగుతున్నది. ఖర్చు50శాతం మొదలు 100 శాతం వరకు పెరుగుతున్నది. అయినా అవి పూర్తి కావటంలేదని రాష్ట్ర వల్లికు అక్కౌంట్స్ కమిటీ నిదేశిక పొచ్చరించింది. మద్రాసు రాష్ట్రంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ (స్టేట్‌వేర్ హౌసింగ్ కార్పొరేషన్) గిడ్డంగులను పూర్తిగా వినియోగించుకొనవుంటే వాటిగు లక్షల రూపాయలు దుబారా కాకుండా వుండేది. పంజాబ్‌లో 155.54 కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మించిన నీటి వనరుల వల్ల 1964 లో 2.70 కోట్ల రూపాయల నష్టం కలిగింది. 1957లో 66,000 రూపాయల ఖర్చుతో త్రవ్విన ఒక కాలువను నేటి వరకు వాడడంలేదు! పశ్చిమ బెంగాలులో నెలకొల్పిన ఒక 50 మంచాల ఆస్పత్రి చేరే రోగులులేక ఖాళీగా వుంది. కేవలం పాట్‌పోషెంట్ శాఖ మాత్రమే నని చేస్తున్నది. దీనికి ప్రధాన కారణమేమిటంటే మూడు సంవత్సరాలుగా ఆహారం సరఫరా చేసేవాడు దొరకక పోవడమేనట. స్థానికి లిన్నవిగా కనిపించే ఈ లోపాల పట్ల శ్రద్ధ లేమి కుని, పున్న పెట్టుబడులను పూర్తిగా వినియోగించుకొని వుంటే, ద్రవ్యోల్బణం ఆగి, ఆర్థిక స్థితి శీఘ్ర విస్తృతి పొంది వుండేది.

దీర్ఘకాలిక పరిష్కార మార్గమేమిటంటే, ప్రణాళికా రచనా పద్ధతిలో మార్పు రావడం. ప్రస్తుతం జరుగుతున్న అతి విస్తృత కేంద్రీకృత ప్రణాళికా పద్ధతికి మారు ఫ్రాన్స్‌లో వున్నట్టు వాస్తవ దృష్టి గల అభివృద్ధి మూలక మైన ప్రణాళిక రచన వాంఛనీయం. ప్రభుత్వం తన శక్తియుక్తులను రక్షణ, వ్యాయామవిషయాలను, రోడ్లు, తంతితపాలా సౌకర్యాలు వంటి ఆర్థిక అంతర్వ్యవస్థకు, వీటి పరివార వంటి ప్రధాన సౌకర్యం నిర్వహణకు పంపు వంతేమ దృష్టితో ప్రైవేటు పరిశ్రమలను క్రమబద్ధం చేయడానికి వినియోగించాలి. ఏ ప్రభుత్వానికైనా ఇది చాలినంత పెద్ద పనే. ఆర్థిక వ్యవస్థ ఒక్కమారు పరైన గాడిని పడితే భారత ప్రజల చైతన్యశక్తి తక్కిన వాటిని తానే చూచుకుంటుంది. ప్రజలు తమ ఉత్సాహాన్ని వాస్తవ దృష్టితో అమలు జరిగే ఆర్థిక విధానాలలో వినియోగించడానికి అవకాశం గల దేశంలోనే వ్యక్తిపై ఆధారపడే ఆర్థిక వ్యవస్థ రూపొందుతుంది. అందువల్ల ప్రభుత్వం గతానుభవంతో పరిస్థితిని గ్రహించడానికి, భారతదేశాన్ని దాని విజయాలతోనే పేద చేయడం కోసం ఇప్పటి తరానికి అవకాశం ఇవ్వడానికి ఇది మంచి తరుణం.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6: ఆక్రాలోని భారత హైకమిషనర్ శ్రీ బదీక్ చంద్రకాకర్‌ను బుడాపెస్టిలో రాయబారిగా నియమించినట్లు విదేశాంగశాఖ నేడు ఇక్కడ ప్రకటించింది.

'లూనా-9' ఆకారం వికసిత పద్మం.

48 గంటల చరిత్రాత్మక ప్రసారాల పరిసమాప్తం

మాస్కో, ఫిబ్రవరి 6:

చంద్రమండల ఉపరితలంమీద రష్యా దింపిన 'లూనా—9' 'రోదసీ పరిశోధనా కేంద్రం 48 గంటలపాటు అతి కీలకమైన సమాచారాన్ని తెలిపే సంకేతాలను చిత్రాలను భూమికి ప్రసారంచేసి చరిత్రాత్మకమైపోయింది.

లూనా—9 పంపించిన చిత్రాలు, చంద్రమండల ఉపరితల తత్వం గురించి, దాని నిర్మాణ చరిత్రకు సంబంధించి అమూల్యమయిన సమాచారం యిచ్చినట్లు సోవియట్ నిపుణులు ప్రకటించారు.

బ్రిటన్ బోర్డేర్ బాంకు పరిశోధనాలయంలోని శాస్త్ర నిపుణులు గురువారి చివరి విడతగా లూనా—9 ప్రసారంచేసిన మరి కొన్ని చిత్రాలను అందుకోగలిగామని ప్రకటించారు. పైగా బ్రిటిష్ శాస్త్రవేత్తలు యిదే ఆఖరిదపా సంకేతాలు అనుకునే వీలు లేదని లూనా— 9 యింకా సంకేతాలు పంపివచ్చునని అభిప్రాయం ప్రకటించారు.

ఇది యిలాఉండగా శుక్రవారంనాడు రష్యన్ శాస్త్రవేత్తలు యూ పాట్‌పోను టెలివిజన్ పై వేయకముందే బ్రిటిష్ బోర్డేర్‌బాంకు తాను అందుకున్న చిత్రాన్ని విడుదల చేయడం పట్ల, కొంత గొడవ జరిగింది.

లూనా—9 చంద్రమండలం మీద పుష్ మొకటి మొత్తంగా కూర్చొని ఉన్నది. దాని పైనగల పిరియల్ చువ్వలు పుష్పకేశములట్లు పైకి విస్తరించివున్నవి. ఒకపాటోలో లూనా— 9 యొక్క పిరియల్ చువ్వ కూడా ఒకటి పడ్డది.

సోవియట్ పత్రికలలు లూనా—9 చంద్రమండలం పైనున్న తీరు చంద్రమండల ఉపరితలం పనూవా ఛాయా చిత్రాలను ప్రచురించాయి.

ఈ చిత్రంలో లూనా—9 ఒక గోళాకారం, వాలుగు పూరేకులవంటి 'వాలికలతో' ఆవరింపబడి వాలుగువేపులా ఉన్నట్లు ఉన్నది. ఒక రెండు 'రేకు' లు "వేల" పనుకుని పరోరెండు 'లింగి' పోలిచి ఉన్నాయి. ఈవాలుగు రేకులుగోళంలో ఒక 'పట్టీతో' బంధింపబడి ఉన్నాయి. చూడటానికి ఒక పద్మం లాగా ఉన్నది.

పువ్వులోని రేకులు అండాకయాన్ని కాపాడే తీరులో, చంద్రమండలం పైబడే లూనా—9 లోని 'కామిరాలు' ప్రసార యంత్రాలు గల భాగాన్ని కాపాడే బందుకు గాను యీ 'పూ రేకులను బోలు' రక్షణ దళాలు ఏర్పర్చారని ప్రావ్దా పత్రిక వ్యాసంలో పేర్కొన్నారు.

ప్రపంచంలో చెల్లా నాగరికి దేశం భారత్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6 : ఒక మహిళను ప్రధానిగా ఎన్నుకొన్నందున, ప్రపంచంలోచెల్లా భారత్ అత్యంత నాగరికదేశమని దక్షిణకొరియా మహిళలు భావిస్తున్నారు.

దక్షిణకొరియా విదేశాంగశాఖ ఉన్నతాధికారి చాంగ్‌హిరీ నేడు ఇక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, శ్రీమతి ఇందిరాగాంధి ఎన్నికకు తమదేశ ప్రజలు హర్షించినట్లు పేర్కొన్నారు.

సుందరయ్యతో సుస్లోవ్ చర్చలవార్త అసత్యం

సోవియట్ పత్రిక ప్రావ్దా స్పష్టీకరణ

మాస్కో, ఫిబ్రవరి 6 : ఇక్కడి శాస్త్రవేత్తలు విశ్రాంతి తీసుకుంటున్న భారత అతివాద కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ పి. సుందరయ్యను, సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటి కార్యదర్శి పైకేల సుస్లోవ్ ఇటీవల కలుసుకున్నట్లుగా కొన్ని భారతీయ పత్రికలలో ప్రచురితమైన వార్త అసత్యమని ప్రావ్దా నేడు ప్రకటించింది.

ఆ వార్త కేవలము కల్పితమని, వాస్తవ విరుద్ధమని ప్రావ్దా పేర్కొన్నది.

సుస్లోవ్, శ్రీ సుందరయ్యను కలుసుకోనూ లేదు, భారత కమ్యూనిస్టు ఉద్యమం గురించి వారు చర్చించనూలేదని ప్రావ్దా పేర్కొన్నది.

కార్మిక శ్రేయస్సు కోరని పరిశ్రమలకు తావులేదు

జగ్జీవనరాం ప్రకటన

అగ్రా, ఫిబ్రవరి 6 : కార్మికులకు పరిగా జీతాలు యివ్వదేని పరిశ్రమలు కొనసాగటానికి వీలులేదని కేంద్రకార్మిక, పునరావాసశాఖా మంత్రి జగ్జీవనరాం అన్నారు.

దేశాభివృద్ధికి లోపాదకారి అయిన పరిశ్రమ అన్నటికి ప్రభుత్వ సహాయం లభిస్తుందని అఖిలభారత తోళ్ళపరిశ్రమల సంఘం తుది సమావేశానికి అధ్యక్షతవహిస్తూ శ్రీ జగ్జీవనరాం అన్నారు.

కార్మికుల శ్రేయస్సును గమనించని పరిశ్రమలకు దేశంలో స్థానం లేదని మంత్రి అన్నారు.

తోళ్ళపరిశ్రమకు చేయ విద్లాయకసంఘం చేయాలని ప్రభుత్వం విజ్ఞప్తిచేసినట్లు శ్రీ జగ్జీవనరాం విస్మ ప్రకటించారు.

తోళ్ళపరిశ్రమికులకు కార్యాత్మక సహాయంచేసే విషయం పరిశీలిస్తామని శ్రీ జగ్జీవనరాం అన్నారు.

మేధావుల నాయకత్వంక్రింద 'ఆత్మవిచార' సమాజ నిర్మాణం

మధురై విశ్వవిద్యాలయాన్ని ప్రారంభిస్తూ మద్రాసు గవర్నర్ చంద్రారెడ్డి సూచన

మధురై, ఫిబ్రవరి 6 : మేధావుల నాయకత్వం క్రింద ఆత్మ విచారం చేసికోగల సమాజాన్ని విశ్వ విద్యాలయాలు సృష్టించాలనీ, ఆ సమాజం మన సామాజిక లక్ష్యాలను, కర్తవ్యాలను, అవకాశాలను వ్యక్తం చేయగలిగేదిగా ఉండాలని వేడిక్కడ మధురై విశ్వవిద్యాలయాన్ని ప్రారంభిస్తూ మద్రాసు రాష్ట్ర తాత్కాలిక గవర్నర్ శ్రీ పి. ఎంద్రారెడ్డి చెప్పారు.

విజ్ఞాన వ్యాప్తి, సత్యాన్వేషణ ఉన్నత విద్య ప్రధాన లక్ష్యాలన్నారు.

దేశం పారిశ్రామికంగా అభివృద్ధి చెందడానికి శాస్త్రీయ విజ్ఞానం, సాంకేతిక విద్య ముఖ్యమంటూ, ప్రస్తుతం దేశపరిస్థితులకు అనుగుణంగావిశ్వవిద్యాలయాలు శాస్త్ర విజ్ఞానాభివృద్ధికి కృషి చేయాలన్నారు. దేశరక్షణలో అత్యంత ప్రధాన పాత్ర వహించే పరిశోధనకు విశ్వవిద్యాలయాలు ప్రాధాన్యం యివ్వాలన్నారు.

వభకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం అధ్యక్షత వహిస్తూ, యీ విశ్వవిద్యాలయం స్థాపనతో మధురై వాసుల చిరకాల వాంఛ నెరవేరిందన్నారు.

విశ్వవిద్యాలయాలను విచక్షణ లేకుండా పెంచరాదనే తమ అభిప్రాయమంటూ, రాష్ట్రంలోని అన్ని విద్యా సంస్థల వ్యవహారాలను మద్రాసు విశ్వవిద్యాలయం నిర్వహించలేక పోతోందనీ, అందువల్ల మధురై, రామనాడ్, తిన్నెవెల్లి, కన్యాకుమారి నాలుగు జిల్లాలకు సంబంధించి యీ విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పడం జరిగిందన్నారు.

మద్రాసు రాష్ట్రంలో మరో రెండు విశ్వవిద్యాలయాలను నెలకొల్ప వలసిన అవసరం ఉన్నదనీ, వీటిని వెంటనే కాకపోయినా కొంత కాలంలో నెలకొల్పే రోజు రాగలదనీ అన్నారు.

విద్యార్థులను విజ్ఞాన వంతులను చేయడమే కాక, వారి మనస్సును నిజమైన సంస్కృతితో నింపడం విశ్వవిద్యాలయాల కర్తవ్యమన్నారు.

—:o:—

కాంగ్రెస్ సోషలిస్టు కార్యాచరణ సంఘం

ఫిబ్రవరి 9 న జైపూర్‌లో సభ

జైపూర్, ఫిబ్రవరి 6 : అఖిలభారత కాంగ్రెసు సోషలిస్టు కార్యాచరణ సంఘం మహాసభ ఫిబ్రవరి తొమ్మిదవ తేదీన ఇక్కడి జరుగుతుంది. జమ్మూ— కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ జి. ఎం. సాదికు మహాసభకు అధ్యక్షత వహిస్తారు. దేశీయాంగశాఖా మంత్రి శ్రీ బి. ఎన్. నందా ప్రసంగిస్తారు.

ఆధికారభాషాబిల్లులో ఉర్దూకు ఉచితస్థానం

న్యాయశాఖామంత్రి నరసింహారావు హామీ

హైదరాబాద్, ఫిబ్రవరి 6: ముసాయిదాలోవున్న రాష్ట్ర అధికార భాషాబిల్లులో ఉర్దూకు సముచిత స్థానం ఇవ్వవలసిన అంజమిన్‌తరఫ్కి ఉర్దూ, అంజమిన్‌లో వుజా ఉర్దూలతో సహా ఉర్దూ సంఘాల ప్రతినిధులకు న్యాయశాఖామంత్రి శ్రీ నరసింహారావు హామీ ఇచ్చారు.

శాసనసభా సభ్యులు శ్రీయుతులు సలాహుద్దీన్ ఒవైసీ, యం. యం. హాషిం, ఎం. ఏ. రషీద్, శ్రీ యం. బాగారెడ్డి, ఖ్వాజా మొహియుద్దీన్ మొదలైన మంత్రిని కలుసుకొని అధికార భాషా బిల్లులో ఉర్దూ భాషకు రక్షణలను కల్పించాలని కోరారు.

తీగలు డిపార్టుమెంటూ, లా డిపార్టుమెంటు తదితర శాఖలు ఈ సమస్యను సమగ్రంగా పరిశీలిస్తున్నట్లు ఆయన రాయబార వర్గానికి తెలియజేశారు. తమకు తెలిసినంత వరకు పరిశీలించిన సంవత్సరాల వరకు ఇంగ్లీషు ఉండక తప్పదని, అయితే ఇంతకు పూర్వం జరిగిన నిర్ణయానుసారం ఆంధ్రప్రదేశ్‌లో తెలుగును అధికార భాషగా చేయనున్నట్లు ఆయన తెల్పారు.

అధికారభాషా బిల్లు బడ్జెట్ సమావేశంలో చర్చకు రాకపోవచ్చని చెప్పినట్లు కూడా తెలుస్తున్నది.

మాజీ సైనికులకు ప్రభుత్వ సహాయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6 : భారత జాతీయ సైన్యంలో చేరి జైళ్లకు, 'గ్రే' తరగతులుగా వర్గీకరింపబడిన అనంతరము పదవీవిరమణ పొంది, విడుదలైన మాజీ సంస్థానాధి సైనికులకు తాత్కాలిక ప్రాతిపదికపై ఆర్థిక సహాయం చేయాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించింది.

ఆఫీసర్లకు 1500 రూపాయలు, జె.సి.ఓ. లకు 500 రూపాయలు, ఎన్.సి.ఓ. లకు 220 రూపాయలు, ఓ.ఆర్. లకు 160 రూపాయలు, ఎన్.సి. లకు 120 రూపాయలు ఇస్తారు.

భారతీయ పౌరులకుమాత్రమే ఈసహాయం అందజేస్తారు.

—:o:—

మార్పునుంచి బొంబాయిలో రేషనింగ్ అమలు

బొంబాయి, ఫిబ్రవరి 6 : బొంబాయి, పూనా, సోలాపూర్ నగరాలలో మార్చి 1 నుంచి చట్టబద్ధమైన రేషనింగ్ అమలులోకివస్తుంది.



ఆంధ్రప్రదేశ్ డిస్ట్రిబ్యూటర్లు: మెసర్స్ మెర్కంటైల్ డిస్ట్రిబ్యూటర్స్, తెనాలి (ఎ.పి.) బ్రాంచి: 65/49B, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్.

కాంగ్రెసును ఓడించటానికి ప్రజాస్వామ్య పక్షాల 'ఫ్రంట్'

ఎన్నికల పొత్తుకై మంతనాలు ప్రారంభం: ముస్లింలీగ్ అధ్యక్షుడు ఇస్మాయిల్ వెల్లడి

మంజేరి, ఫిబ్రవరి 7: వచ్చే సార్వత్రిక ఎన్నికలలో కేంద్రంలోను, రాష్ట్రాలలోను కాంగ్రెసు పదభ్రష్టం చేసే నిమిత్తం ప్రజాస్వామిక శక్తులన్నిటిని కూడగట్టుకొని రావటానికి అఖిల భారత ముస్లింలీగ్ శక్తికొలది కృషి చేస్తుందని 'లీగ్' అధ్యక్షుడు శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ వెల్లడించారు.

ఈ పరిణామంలో యితర పక్షాలతో అప్పుడే చర్చలు కూడా జరుగుతున్నాయని వచ్చే యిక్కడ 50 సీట్ల పైచిలుకు జనం పాల్గొనిన బ్రహ్మాండమైన బహిరంగ సభకు ప్రారంభోత్సవం జరుపుతూ శ్రీ ఇస్మాయిల్ తెలియజేశారు.దుష్పరిపాలన కాంగ్రెస్ పరిపాలన దేశాన్ని దారిద్ర్యానికి యింకా అనేక కష్టనష్టాలకు దారి తీసిందని ఆయన అన్నారు.

కేరళలో యిప్పుడు కనిపిస్తున్న యీ పరిణామాలు, అనంతరపరిణామాలు, జాతీయ పరిస్థితి గురించి మాట్లాడే కాంగ్రెసే కారణమని ముస్లింలీగ్ నాయకుడు విమర్శించారు.

కేంద్రప్రభుత్వం గనక దూరదృష్టితో వ్యవహరించి ఉన్నట్లయితే కేరళలో అపార ప్రతిష్ఠాంభవను లప్పించటం పార్టీపై ఉండేదని ఆయన చెప్పారు.

ఉన్న అపార ధాన్యాలను సమంగా పంపిణీ చేసి జాతీయ ఆహార విధానం ఒక్కటే రాష్ట్ర ఆహారసమస్యను పరిష్కరించగలదన్నారు.

ఇంకా యీ సమావేశంలో ప్రసంగించిన వారిలో కేరళ తిరుగుబాటు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. ఎం. జార్జి, కేరళ ముస్లింలీగ్ అధ్యక్షులు వయ్యద్ అబ్దుల్‌రహ్మాన్ బఫాకి తంగల్, కార్యదర్శి శ్రీ మహమ్మద్ కోయా ఉన్నారు.

—:o:—

అలాస్కా అగ్నిపర్వతం తిరిగి ప్రేలుడు

అంకోరేజ, ఫిబ్రవరి 6: అలాస్కా అగ్నిపర్వతం ఈ నెలలో రెండవసారి నిప్పు క్రక్కింది. ఇ ఖోరేజకు 200 మైళ్ల దూరంలో ఉన్న ఈ పర్వతంనుంచి పొగ దట్టంగా వస్తోంది.

గ్రంథాలయాల అభివృద్ధికి దశవర్ష ప్రణాళిక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6 : వార్షిక ప్రణాళికాలలో బ్లాకుస్థాయిలో 2500 క్రొత్త గ్రంథాలయాలు నెలకొల్పటానికి పల్లెకు కైబరీం వ్యవహారాల పరిశీలక సంఘం సిఫారసు చేసింది.

గ్రంథాలయాల అభివృద్ధికి దశవర్ష కార్యక్రమాన్నికూడా ఈ సంఘం రూపొందించింది. దాని వార్షిక ప్రణాళికలో 31 కోట్ల రూపాయలు,అయిదవప్రణాళికలో 81.55 కోట్లరూపాయలు ఖర్చు అవుతుంది.


మేస్ట్రో
ఉత్తమోత్తమమైనది. ప్రపంచంలోని పంచలాది ప్రాంతపేరు పైచిన్నను పటిష్టం చేయడానికి బై-క్యాప్ బ్యాండ్ ప్రెడింగ్ చికాకు కలుగజేసే గరగర, గుసగుసలు తొలగించి శబ్దగ్రహణాన్ని నిర్దుష్టపరచడానికి 'బ్యాండ్‌విడ్త్' కంట్రోల్. పటిష్టమైన శబ్ద పునరుత్పత్తికై బై అంప్లిఫైయర్లు, అధునిక లో-లైన్ వారిచేత క్యాబినెట్. అందులోని విశేషాలు.
మోడల్: BSCA37A/01 AC మెయిన్లకు; 7 కోవర్ పాల్వ్‌లు 6 వేవ్ బ్యాండ్‌లు
వెల రు. 898/- ఎక్సైజ్ సుంకంతో సహా (ఇరవై శాతమ్ము అదనము) బ్యాటరీలు అవసరం.

రెండు గొప్ప ఫిలిప్స్ మోడల్స్ విలాసానికి...మన్నికకు... తయారుచేయబడినది

ట్రాన్సిస్టర్ ఏస్
మార్కెట్‌లో దొరికేదే సాటిలేని ట్రాన్సిస్టర్ రేడియో ● 7 ట్రాన్సిస్టర్లు + సూపర్‌హెటిరో 700 mw లౌడ్‌స్పీకర్‌కు ● 2 కమోడులు ● 4 వేవ్ బ్యాండులు అత్యధికంగా శక్తివంతమైన శబ్దగ్రహణానికి లోపల నిర్మించబడినవి ఏరియల్స్. లోపల నవ్యత్వానికి, కళాత్మకమైన రంగస్థల వైభవమిచ్చుటకు ప్రత్యేకంగా నిర్మించబడిన 2 మాచింగ్ 6" లౌడ్‌స్పీకర్లు.
మోడల్: BSCA49T/01 -9 వోల్టుల బ్యాటరీ
వెల రు. 665/- ఎక్సైజ్ సుంకంతో సహా (ఇరవై శాతమ్ము అదనము) బ్యాటరీలు అవసరం.

మీరు మీ ఫిలిప్స్ డీలరును నమ్మవచ్చును
తరచుగా లోపైన్ ఫిలిప్స్ రేడియోలలో మీ అవసరానికి తగిన మోడలు కొనుక్కోవడానికి మీ ఫిలిప్స్ డీలరును సంప్రదించండి. అనుమతిపొందిన ప్రతి ఫిలిప్స్ డీలర్షిప్ ప్రాంగణంలో శత్రీయపొందిన కంటిపీర్లు ఉంటారు. అసలైన ఫిలిప్స్ విడుదలు కొడుకతాయి.
PHILIPS
ఫిలిప్స్ రేడియో
అని అడుగండి

అధికారంపొందిన ఫిలిప్స్ రేడియో డీలర్లు:
చంద్రమోహన్ & కంపెనీ, బ్రాంచ్ రోడ్, కడప.
సిటీ ఎంపోరియమ్, స్టేషన్ రోడ్, పవర్‌పేట ఏలూరు.
విజయ & కంపెనీ, మెయిన్ రోడ్, గుంటూరు.
వాసవి జనరల్ ట్రేడర్స్, తమ్మన్‌శెట్ల పోస్టు, గుంటకల్.
కె.యస్. కోసగి & సన్స్, చౌకబజార్, కర్నూలు.
నేషనల్ సౌండ్ & ఎన్‌జినీరింగ్ వర్క్స్ మెయిన్ రోడ్, కాకినాడ.
సినీ ఆర్ట్ ఎంటర్ ప్రైజెస్, రేడియో సేల్స్ అండ్ సర్వీస్ మదనపల్లి.
సాయినాథన్ & కంపెనీ, బ్రాంచ్ రోడ్, నెల్లూరు.
వైజాగ్ రేడియో కంపెనీ మెయిన్ రోడ్, విశాఖపట్నం.
మోడరన్ ఆటో స్టోర్స్, కాన్వెంట్ పీఠి, విజయవాడ.
సిటీ ఎంపోరియమ్, రాష్ట్రపతి రోడ్, తణుకు.

గంటల పంచాంగం

(శ్రీశ్వామివారు ఎం. వారు బి. తదియ) 1966 సం. ఫిబ్రవరి 8 మంగళవారం మంగళ తదియ : వ. 10—12; ఉత్తర : తా. 11—51; వర్జ్యం: వ. 8—46 మొ. 10—12 వరకు.

1966 సం. ఫిబ్రవరి 9 బుధవారం బుధ I తదియ : వ. 7—12; పంచమి : తె. 4—50; హస్త : తా. 9—58; వర్జ్యం: వ. 7—35 మొదలు 9—03 వరకు. తె. 5.55 మొదలు

ఆంధ్రపత్రిక

ఆంధ్రపత్రిక యాజమాన్య
వారు తమ ప్రియమైన తన మనలబుపకగు దా
పోలేకుండ నవి చేయుటకునే
మాతాయిదాం పలు ధర్మప్రతులకెల్లన్.
(సమాధానము)

శ్రీ విశ్వావసువారు సం. మాఘ బి తదియ
మంగళవారం

కామరాజు సూచన

ఒక విషయాన్ని గూర్చి ఆలోచన చేస్తున్నప్పుడు, ఆలోచనలో నూదనలు, నిఘార్సులు చేస్తున్నప్పుడు, వర్తమాన, భవిష్యత్కాలాలేగాక, గతంలో అనుభవాన్ని కూడా దృష్టిలో వుంచుకోవలసి వుంటుంది. కొన్ని విషయాలలో ఈ అనుభవం ఏకవచన మాత్రమై కాక, బహువచనాల అనుభవాలతో కూడా కూడి ఉంటుంది. ఆహారధాన్యాల వ్యాపార సమస్యలను పరిష్కరించడానికి, దళారీలను తొలగించడానికి ఇది ఉచితమైన పద్ధతిగా అయినకు తోచింది. అయితే అప్పుడు శ్రీ కామరాజు ప్రభుత్వం ఈ పద్ధతిని కాదన్నారు. కాని ఇప్పుడు ఆ దళారీల తొలగించిన్నప్పుడు శ్రీ కామరాజు గుత్త వ్యాపారాన్ని అనుసరించదగిన పద్ధతిగా సూచిస్తున్నారు. నిజం ఆలోచిస్తే ఈ గుత్త పద్ధతి కిన్నా, ప్రకాశం పంతులు చేసిన సూచనే శాస్త్రసిద్ధమైనదని తెలుస్తుంది. ఏమైనా శ్రీ కామరాజు వైఖరిలో అప్పటికి,ఇప్పటికి ఈ మార్పు వచ్చిందని చెప్పడానికి ఈ ఉదాహరణం చాలు.

పోతే గుత్తపద్ధతి వలన ఈ ఆహారధాన్యాల కొనుగోలు, పంపిణీ సమస్యలు పరిష్కారం అవుతున్నాయి అంటే, అందుకు తగిన సమాధానం లభించదు. ఇందుకు కొన్ని ముఖ్యవిషయాలను గూర్చి ఆలోచించుకోవలసి ఉంటుంది. దేశంలో ధాన్యాలను, కొనేందుకు ప్రభుత్వం దగ్గర డబ్బుండాలి. కొన్న ధాన్యాన్ని నిల్వ చేసేందుకు వెసులుబాట్లు ఉండాలి పైగా ఈ వ్యవహారంలో ఆసక్తి ఉండాలి గుత్తవ్యాపారం అంగానే చిల్లర, టోకు వ్యాపారాలు రెండూ ప్రభుత్వమే నడిపించవలసి ఉంటుంది గనుక అందుకు సంబంధించిన సర్వమైన ఇబ్బందులను ప్రభుత్వం తట్టుకోవలసి ఉంటుంది. ఇప్పుడు ప్రభుత్వపరంగా నడుస్తున్న వ్యాపారాలు, పరిశ్రమలను గూర్చి పరిశీలిస్తే, అవి లాభసాటిగా ఎంతమాత్రం నడుస్తున్నట్లు తోచదు. ఈ పరిస్థితిలో ప్రభుత్వం ఈ రకమైన గుత్తవ్యాపారాన్ని చేబట్టితే దాన్ని సుష్ఠుగా నిర్వహించగలుగుతుందా అన్న ప్రశ్నకు ఇప్పటివరకు పున: అనుభవాన్ని బట్టి సరైన సమాధానం లభించదు.

ఆహారసమస్యకు సంబంధించి సంతవరకు మంచి ఎరుగ్గొంటున్న సమస్య ఒక్కటే అది ధాన్యాలకొరత, ఆ కొరతను తీర్చగలిగితే ఏ రకమైన ఇబ్బంది ఉండదు. అప్పుడు గుత్తవ్యాపారులతోగాని, కంట్రోలుతోగాని ఎటువంటి నిమిత్తం ఉండదు. అందువల్ల ఇక్కడ గుత్తవ్యాపారమే లక్ష్యం అని ఒకిరంటున్నప్పుడు, వారికి పరిస్థితి ఏమిటో విశదంగా అవగతం అయినట్లు తోచదు. పైగా దళారీలను తొలగించడం అన్నది సిద్ధాంతరీత్యా బాగానే కనిపించినా, ఆచరణలో మాత్రం అనుభవాన్ని లను వ్యాపారాలలో నుంచి తప్పించడంగా పరిణమిస్తుంది. వ్యవహారం రంగంలో సంస్కరణల మాటంగా అయి వంటి పరిస్థితేవర్తడి ఆ రంగంలో అవ్యవస్థ ఏర్పడుతుందని విషయం తెలిసిన ఆర్థిక వేత్తలు అంటున్నారు.

ఆర్థిక వ్యవస్థలో స్వయం సమృద్ధి: కొన్ని సూచనలు-4

శ్రీ మొరార్జీ జె. వైద్య

మంత్రులు-సభలుసమావేశాలు



** దినఫలం **

లేఖలు

సాలూరు తాలూకాలో ఆహార పరిస్థితి

అయ్యా !

మనూరు లక్ష్మి యాభైవేల జనాభా కలిగి ఉన్న పిలాగు తాలూకాలో ఈ నాడు మనుష్యులందరూ పరగడుపుగా తిండిగింజలు దొరకక ఆ నాటి కూడు పెరిగి పోలూవే ఉన్నవి. ఇప్పుడు మార్కెట్టులో బియ్యం ఒక కే. జి. ధర కొత్తవి రూ. 1—37 పై. పరకా అమ్ముడు కాబడుతున్నవంటే మనుష్యుడు యింకా ఎముకలే గట్టు పరిస్థితులను ఎదుర్కోవలసి యుంటుందో అని పామాన్య మధ్యతరగతి ప్రజలు పరిపరి విధాలుగా ఆందోళనలు చెందుతున్నారు. ఈ సంవత్సరం కొత్త పంట చేతికి అందిన తరువాతనే తిండిగింజలకు ప్రజలు అనుభవిస్తున్న దుస్థితి నివృత్తి దురదృష్టకరం. ఇప్పటికే యీ దళారీ పెట్టి కొని జీవించలేని కష్ట జీవులు ఒక పూట తింటూనా ఒకపూట లేకుండగా పరిస్థితులను తట్టుకోలేక పస్తులతో జీవితాన్ని ఎల్లా తడుముకు పోవాలో అర్థం గాక విలవిల్లాడి పోవుచున్నారు. అయితే మన ప్రభుత్వం దళారుల అదుపు చేసి తిండిగింజలు అందరికీ అందుబాటు చెయ్యాలన్న పదుద్దేశముతో తీసుకున్న స్వేచ్ఛా వాణిజ్య విధాన లంక్షలు వలన ఆహార ధాన్యాలు, ఈ ప్రాంతానికి దిగుమతి కాక అనేక అగచాట్లు పడవలసి వస్తున్నది. ఇక గోదావరి పై రోకలిపోటులుకె యీ సంవత్సరం యీ తాలూకాలో పరిణమించి నీటివనర్లను మన ప్రభుత్వం సమకూర్చుకోవడం, కేవలం వర్షధారముపై నడవవలసిన పంటలు అవాపష్టివలన దెబ్బతిని, రైతులు మిగిలే పల్లపైన పంటను కుటుంబ వృత్తికి, ప్రభుత్వం జారీ చేసిన లేవీకి పరిపాయిస్తున్నట్లు చెబుతున్నారు. ఇక పర్చుకుంటకు రైతు చేతి నుంచి పంట అందక ఇతర ప్రాంతాల నుంచి తిండి గింజలు దిగుమతి గాక, ప్రభుత్వం తెరిచిన నౌక దుకాణాల్లో బియ్యం లేక, మార్కెట్టులో కొద్ది పాటి నిల్వలతో చిల్లరగా కొందామన్న బియ్యం అందవన్నక పేద మధ్యతరగతి ప్రజలు తిండిగింజలకై ఎలా అగచాట్లు పడుచున్నారో ప్రభుత్వము గమనించి ప్రజలకుసరిపోతగిండిగింజలులభ్యమయ్యటట్లు శ్రద్ధగైకొని గారుచున్నాను. లేనిచో పరిస్థితులు మరింత తీవ్ర పరిణామాలు నిల్చుచున్నవి.

ఆర్ల వెంకట్రావు,
(ఎల్లుడు కాంగ్రెసు పండుగ్రత్త కార్యదర్శి,
సాలూరు, శ్రీకాకుళం జిల్లా.)

* * *

రాజోలు బస్సుస్టాండు దుస్థితి

అయ్యా,

ఈ మధ్య బజారులో అనేకమైన బస్సులు తిరుగుచున్నవి. బస్సుగేటుకడ్డుగా వస్తారు. పోస్, బండ్లకు వేరే స్థలము నిర్మాణం చేశారు అంటే బండ్లకు కూడా అక్కడే నిర్మాణం చేశారు. ఇటువంటి నాలుగు బస్సులు వస్తే ఆ స్థలం సరిపోదు. ఉదయం 8 గంటలకు వరుసగా గోగులపాలెం, ముక్తీశ్వరం బొబ్బిలంక, నరసాపురపుర్తి పోయే బస్సులు వస్తాయి. వీటికి స్థలము చాలక రోడ్డు ప్రక్కనే ఉన్న కాలువ గట్టు సమీపంలో నిలుపుతున్నారు. మరి కొన్ని బస్సులు సమీప మున గల ఆసుపత్రికి దగ్గర ఆపుతున్నారు. దీని ప్రక్కనే పోలీసు ఎక్స్చేంజి వుంది. వీటి సమీపమున ఆటలంచేత ఆసుపత్రికి వస్తే జబానికి ఇబ్బందిగా ఉంది. ప్రయాణీకులకు అని పంచాయితీవారు ఒక విశ్రాంతి మందిరము ఉంది. అది ఈ మధ్యనే కట్టారు. కాని బాత్రూములేదు లేదు. మన పని అయిందని పురుగున్నారు పంతాయితీవారు. ఇక వేళే, స్త్రీల మరుగుదొడ్డి లేక ఇబ్బంది పడుతున్నారు. ఇలా వుంటే బస్సు స్టాండు స్థితి. కొందరు డ్రైవర్లు బస్సులు విడుచుటకు స్థలములో అసభ్య వారి బస్సులు వచ్చినట్లు అపుతున్నారు. ఇలా చేయుట వలన ప్రయాణికులు తమ సామానులతో వారు అసభ్య చోటుకు పరిగెత్తవలసివస్తోంది. కనుక బస్సులను ఒక నిర్మిత స్థలములో నిలిపింగోర్తాము. పంచాయితీవారు విశ్రాంతి మందిరములో కావలసిన సదుపాయములు బాత్రూం ప్రయాణీకులకు సౌకర్యము కలుగ చేయగోర్తము.

(రాజోలు) సి. ఆర్. టిటిపర్తి.

స్వతంత్రపార్టీ లక్ష్యాలు

మసానీ వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 6: స్వతంత్ర పార్టీని కాంగ్రెసుకంటే అభ్యుదయకర పక్షంగా ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. ఆర్. మసానీ నిన్న యిక్కడ అభివర్ణించారు.

శ్రీ మసానీ ప్రత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ యిలా చెప్పారు: "భారతీయ సమాజంలో ప్రాథమిక మార్పులు తీసుకరావడములో స్వతంత్ర పార్టీకి విశ్వాస ముంది. కమ్యూనిస్టుల పరిభాషలో చెప్పాలంటే నేడు మనము స్టాటస్ కాలము నాటి పరిస్థితులలో ఉన్నాము. దేశాన్ని అభివృద్ధిపథమున పైపదిగా చేయడం, క్షుభేవ్, కెనెడీల పంథాలో దేశాన్ని ముందుకు తీసుకుపోవాలన్నదే స్వతంత్ర పార్టీ అభిమతము.

"అన్ని రకాల కంట్రోళ్లనురద్దు చేయాలని స్వతంత్రపార్టీ కోలుకున్నదనుకోవడము పొరపాటు. సమాజ శ్రేయస్సు కోసం, సమస్త వర్గాలకే శత్రువులను అరికట్టేందుకు ఏదో ఒక రకమైన కంట్రోలు ఉండనే ఉంటుంది.

"మన ఆర్థిక రంగములో సమన్వయమైన మార్పులు తీసుకురావడము స్వతంత్రపార్టీ అభిమతము. దేశంలోని బహుజాతి సంస్థలకంటే మేము చాలా అభ్యుదయవాదులము. ఇతర పార్టీలన్నీ కాంగ్రెసును తమ పంథాలోకి మళ్ళించేందుకు పత్తిడి తేవటమే పని చేస్తున్నాయి.

ఫిబ్రవరి 12, 13 తేదీలలో ఢిల్లీలో జరిగే ప్రత్యేకాల సమావేశంలో పార్టీ పథకానికి ఎన్. జి. పి. పథకాన్ని స్వతంత్రపార్టీ తిరస్కరించింది. ఎన్. జి. పి. వారు అలీవాద, మితవాద కమ్యూనిస్టు పార్టీలను అప్పగించిన దృష్టాన్ని ప్రతిపక్షాల సమావేశానికి పంపారు కాబట్టి మేము స్వతంత్ర పార్టీకి సాధ్యపడదు. వచ్చే ఎన్నికలలో కాంగ్రెసు లభ్యతకున్నా బలమంతా పోటీ జరుగకుండా చూచేందుకు ప్రజాస్వామ్య పక్షాలు ప్రయత్నించాలి.

"కమ్యూనిస్టు చైనాదండెగల ప్రమాదం దృష్ట్యా ఆసియా లేదా ఆఫ్రికా ఖండాలకు బద్ధంగా కుదుర్చుకోవాలి. భారత్, జపాన్, ఆస్ట్రేలియా దేశాల మధ్య వున్న దేశాలన్నీ యిలాంటి ఒప్పందంలో చేరాలి చేయాలి. ఈ దేశాలలో ఏ ఒక్క దేశం మీద చైనా చైనా దాడి జరిగితే అది అన్ని దేశాలపై దాడి చేసినట్లుగా భావించాలి".

భారత ప్రభుత్వం అనుసరిస్తున్న విదేశ విధానాన్ని శ్రీ మసానీ విమర్శించారు. మలేసియాకు, దక్షిణ వియత్నాంకు, మనము నామమాత్రపు సహాయాన్ని అందిస్తూ పంపి వుండవలసిందన్నారు. ప్రస్తుతం ఇందిరాగాంధి ప్రభుత్వం విషయంలో మేము చూచేటందు ఏమి అనేది నిర్ణయించుకోవడానికి మాత్రమే స్వతంత్రపార్టీ యిచ్చిన వ్యవధిని పొడిగించేందుకు నిరాకరించారు.

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 6: స్వతంత్ర పార్టీ కాంగ్రెసుకంటే అభ్యుదయకర పక్షంగా ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. ఆర్. మసానీ నిన్న యిక్కడ అభివర్ణించారు.

శ్రీ మసానీ పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ యిలా చెప్పారు: "భారతీయ సమాజంలో ప్రాథమిక మార్పులు తీసుకరావడములో స్వతంత్ర పార్టీకి విశ్వాస ముంది. కమ్యూనిస్టుల పరిభాషలో చెప్పాలంటే నేడు మనము స్టాటస్ కాలము నాటి పరిస్థితులలో ఉన్నాము. దేశాన్ని అభివృద్ధిపథమున పైపదిగా చేయడం, క్షుభేవ్, కెనెడీల పంథాలో దేశాన్ని ముందుకు తీసుకుపోవాలన్నదే స్వతంత్ర పార్టీ అభిమతము.

"అన్ని రకాల కంట్రోళ్లనురద్దు చేయాలని స్వతంత్రపార్టీ కోలుకున్నదనుకోవడము పొరపాటు. సమాజ శ్రేయస్సు కోసం, సమస్త వర్గాలకే శత్రువులను అరికట్టేందుకు ఏదో ఒక రకమైన కంట్రోలు ఉండనే ఉంటుంది.

"మన ఆర్థిక రంగములో సమన్వయమైన మార్పులు తీసుకురావడము స్వతంత్రపార్టీ అభిమతము. దేశంలోని బహుజాతి సంస్థలకంటే మేము చాలా అభ్యుదయవాదులము. ఇతర పార్టీలన్నీ కాంగ్రెసును తమ పంథాలోకి మళ్ళించేందుకు పత్తిడి తేవటమే పని చేస్తున్నాయి.

ఫిబ్రవరి 12, 13 తేదీలలో ఢిల్లీలో జరిగే ప్రత్యేకాల సమావేశంలో పార్టీ పథకానికి ఎన్. జి. పి. పథకాన్ని స్వతంత్రపార్టీ తిరస్కరించింది. ఎన్. జి. పి. వారు అలీవాద, మితవాద కమ్యూనిస్టు పార్టీలను అప్పగించిన దృష్టాన్ని ప్రతిపక్షాల సమావేశానికి పంపారు కాబట్టి మేము

కేరళ రాష్ట్రం అంతటా పికెటింగ్ ప్రారంభం

ఆహార ఆందోళనలో కొత్త ఘట్టం

త్రివేంద్రం, ఫిబ్రవరి 7 :

ఆహార పరిస్థితిపై 'సమర సమితి' తలపెట్టిన ఆందోళనలో భాగంగా నేటి ఉదయం యిక్కడి ప్రభుత్వ సచివాలయం మెయిన్ గేట్ వద్ద, ఎనిమిది యితర జిల్లాలలోని కలెక్టర్ల కార్యాలయాలవద్ద, ఇతర ప్రభుత్వ కార్యాలయాలవద్ద సుమారు 200 మంది వలంటీర్లు పికెటింగ్ చేశారు.

రేషన్ బియ్యం 12 అవున్సులు యివ్వాలనీ, పోలీసు అత్యాచారాలు నశించాలనీ కూడా వీరు నినాదాలు చేశారు. ఈ వాలంటీర్లను పోలీసులు బయటికి గెంటివేశారు.

త్రివేంద్రంలోని సచివాలయం వద్ద, జిల్లాలోని కలెక్టర్ కార్యాలయాల వద్ద నేటి నుంచి పికెటింగ్‌ను ఉధృతం చేయాలని సమర సమితి నిశ్చయించింది.

పట్టణంలోని విశ్వవిద్యాలయం, ఇంటర్మీడియట్ కళాశాలను నేడు మూసివేశారు. తక్కిన పాఠశాలలు కళాశాలలు మామూలుగానే పని చేస్తున్నాయి.

ఆహార పరిస్థితిపై ఆందోళన చేసే వారిపై పోలీసుల అత్యాచారాలను గురించి బహిరంగ వివరణను జరుపుతామని ప్రభుత్వం ప్రకటించకపోతే పాఠశాలలను బహిష్కరించ వలసినదిగా విద్యార్థులకు కమ్యూనిస్టు పార్టీకి సంబంధంగా ఉన్న ఫెడరేషన్ సూచించింది.

కొట్టాయంలో అరెస్టులు

కొట్టాయంలోని కలెక్టరేట్ వద్ద పికెటింగ్ జరుపుతున్న ఆరుగురు మితవాద కమ్యూనిస్టులను, నలుగురు మితవాదులను నేడు పోలీసులు అరెస్టు చేశారు.

కాలికట్‌లోని కలెక్టరేట్ వద్ద పికెటింగ్ చేస్తున్న సంయుక్త సమితి వలంటీర్లు 15 మందిని పోలీసులు బయటికి గెంటివేశారు.

దాదాపు 500 మంది విద్యార్థులు, తరగతులను వదలివేసి వచ్చి, కలెక్టరేట్ ముందు ప్రదర్శన చేశారు. వీరిలో కొంత మంది కలెక్టర్‌ను కలిసికొని, బియ్యం రేషన్‌ను 12 అవున్సులకు పెంచాలని కోరుతూ ఒక విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించారు.

త్రిచూర్‌లో మితవాద కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ వి. వి. రాఘవన్ నాయకత్వాన కలెక్టరేట్ వద్ద పికెటింగ్ చేసిన సుమారు ఏభై మంది వలంటీర్లను పోలీసులు గెంటివేశారు.

కొయిలాన్‌లో కూడా పికెటింగ్ చేస్తున్న 15 మంది వలంటీర్లను పోలీసులు బయటికి గెంటి వేశారు.

ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు తరగతులకు హాజరుకాకుండా ఊరేగింపు జరిపారు.

ఎర్నాకులంలో శ్రీ వి. కె. శ్రీధరన్ నాయకత్వాన కలెక్టరేట్ వద్ద పికెటింగ్ చేస్తున్న 15 మంది వలంటీర్లను పోలీసులు తొలగించారు.

పాఠశాలల పరిస్థితి

కొచ్చిన్‌లో నేడు మూడు ప్రయివేట్ పాఠశాలలను తెరిచారు. కాని వెంటనే వాటిని మూసివేశారు.

ఎర్నాకులం ప్రాంతంలోని పాఠశాలలు నేడు మామూలుగానే, పని చేస్తున్నాయి.

భారత ప్రధాన న్యాయమూర్తి శ్రీ గజేంద్రగడ్కర్‌కు యిటీవల తిరుపతి పురపాలకసంఘం పౌరసన్మానంచేసింది. చిత్రంలో న్యాయశాఖామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, శ్రీ గజేంద్రగడ్కర్ (ఉపన్యసిస్తున్నారు) చైర్మన్ శ్రీ పి. యస్. గురువారెడ్డిగారలున్నారు.

భారత గస్తీదళంపై నాగ విద్రోహుల దాడి

షిల్లాంగ్, ఫిబ్రవరి 7—సుమారు 200 మంది నాగ విద్రోహులు, ఆటోమాటిక్ ఆయుధాలతో అస్సాంలోని ఉత్తర కచార్ కొండ జిల్లాలో భారత గస్తీదళంపై దాడి జరిపారని, నేటి రాత్రి ఇక్కడి అధికార వర్గాలవారు చెప్పారు.

విద్రోహులు మర తుపాకులను, మూడు అంగుళాల శతఘ్నులను, రైఫిళ్లను, తదితర ఆయుధాలను ఉపయోగించారని, వారు అన్నారు.

కాల్పులు ఇంకా కొనసాగుతున్నవని, తుది వార్తలు తెలుపుతున్నవని కూడా వారుచెప్పారు.

ప్రాణనష్టం వివరాలు ఇంకా తెలియవలసి వున్నదని, విద్రోహులకు అధికంగా జననష్టం కలిగినట్లు విశ్వసించబడుతున్నదని అధికార వర్గాలవారు అన్నారు.

సంఘర్షణ జరిగిన స్థలానికి, సైనికులను, సామగ్రిని, హెచ్చు పరిమాణంలో హెలికాప్టర్లు తరలించారు. దట్టంగా వున్న అడవులలో దాగుకొని విద్రోహులు కాల్పులు జరిపారు. భద్రతా కారణాల దృష్ట్యా సంఘర్షణ జరిగిన స్థలాన్ని అధికారవర్గాలవారు వెళ్లడించలేదు.

అస్సాం వాగభూమి సరిహద్దులలోని శివసాగర్ జిల్లాకు చెందిన గోలాఘాట్ సబ్ డివిజన్‌లో కొద్ది రోజులుగా, నాగవిద్రోహుల గుంపులు కొన్ని కనవచ్చినవని అధికారులు వెల్లడించారు.

సంయుక్త మికిర్, ఉత్తర కచార్, శివసాగర్ జిల్లాలలో గత ఆరువారాలుగా సాయుధులైన నాగవిద్రోహుల గుంపులు దోపిడీలు సాగిస్తున్నారని వారు చెప్పారు.

ఆటోమేటిక్ ఆయుధాలను ధరించిన ఆయుధసంపదలమంది నాగవిద్రోహులు, జనవరి 7వ తేదీన తింగ్రే పోస్ట్ బోట్‌పోస్ట్‌పై దాడి జరిపారని వారు అన్నారు. అస్సాం పోలీసు పటాలానికి చెందిన ముగ్గురు పోలీసులు హతులైనారని, అయిదుగురికి గాయాలు తగిలినవనీ, వీరు చెప్పారు. పోలీసులకు, విద్రోహులకు భీకరమైన పోరు జరిగిందన్నారు. ఈ సంఘర్షణలో విద్రోహులకు విపరీతంగా జననష్టం కలిగినట్లుగూడా తెలుస్తున్నది.

అదేరోజున తింగ్రేకు ఈశాన్యంగా వున్న రైకు పోలీసు చౌకీపైకూడా నాగవిద్రోహులు దాడి చేశారు. ఈ సంఘర్షణలో పోలీసులకు జననష్టమేమీ కలుగలేదు.

జనవరి 27వ తేదీన శివసాగర్, నాగభూమి సరిహద్దులో ఉన్న డిసోల్ లోయలోని రిజర్వు అడవులలో పనిచేస్తున్న అయిదుగురు కార్మికులను నాగవిద్రోహులు ఎత్తుకుపోయారు. అక్కడే ఉన్న ఒక గుడారాన్ని వారు తగులబెట్టగా, భారీ ప్రమాణంలో పొగచెయ్యబడిన కలప దగ్ధమైపోయింది. ఎత్తుకుపోయిన కార్మికులలో ముగ్గురిని విడిచిపెట్టి, మిగతా ఇద్దరినీ విడిచిపెట్టడానికి ధనం ఇవ్వవలసిందని కోరారు.

సిల్చార్ రైలుప్రమాదంఉదంతం

ఈశాన్య సరిహద్దు రైలుమార్గంలో ఉన్న మైబాగ్, డబోటుపాలా స్టేషన్ల మధ్య లుండింగ్- సిల్చార్ ప్రయాణికుల రైలు పట్టాలు తప్పిపోవటం, విధ్వంసక కృత్య ఫలితమేనని, ఉన్నతాధికారి ఒకరు నేటి రాత్రి ఇక్కడ చెప్పారు.

రైలు పట్టాలు తప్పినచోట, ఫ్యూజు తీగె, ప్రేలుడు సామగ్రి కనవచ్చిందని, ఆయన అన్నారు. ఇంతవరకూ ఎవరినీ అరెస్టుచేయటం జరగలేదన్నారు.

విమాన ప్రయాణాల పునరుద్ధరణకు భారత్ పాక్ ల ఒప్పందం

కరాచీ, ఫిబ్రవరి 7 : ఉభయదేశాల భూభాగాలమీదుగా విమానప్రయాణాలను సూత్రప్రాయంగా అనుమతిస్తూ, భారత్ పాకిస్తాన్ దేశాల మధ్య ఒప్పందం కుదిరిందని, నేడిక్కడ ప్రకటించారు.

గత సెప్టెంబర్‌లో జరిగిన పోరు సందర్భంగా నిలిపివేయబడిన, డక్కాకు నేరుగా వున్న ప్రయాణ మార్గాన్ని గురువారం అర్ధరాత్రి ఒంటి గంటనుంచి పునరుద్ధరించబడాలని పాకిస్తాన్ సూచించింది.

పౌర విమానశాఖ ప్రధాన నిర్వహణాధికారి ఎయిర్‌మార్షల్ అసిఘర్‌ఖాన్, ఈ విషయాలను పత్రికా విలేకరులకు చెప్పారు.

రాష్ట్రంలో పప్పులు, నూనెలు ధరలు అదుపు సమస్య

ఎగుమతుల నిషేధానికి కేంద్రం విముఖత

విజయవాడ, ఫిబ్రవరి 7 :

ఆంధ్రప్రదేశ్ నుంచి పప్పులు, నూనెలు ఎగుమతిని నిషేధించి, వీటి ధరలు అదుపులో వుండడానికి రాష్ట్ర ప్రభుత్వం చేసిన సూచనను కేంద్రప్రభుత్వం నిరాకరించింది

ఈ విషయాన్ని సివిల్ సప్లయిల కమిషనర్ శ్రీ గ్విన్ వెల్లడించారు. ఎగుమతులపై నిషేధం ఉంటే మినహా, వీనిపై కంట్రోల్సు విధించే అవకాశం ఉండదని, కేంద్రం అనుమతి పొందడానికి మరోసారి ప్రయత్నించవలసి ఉంటుందని కూడా ఆయన అన్నారు.

విజయవాడ పట్టణంలో అమ్మకానికి రోజుకు 2000 బస్తాల బియ్యం సరఫరా చేయాలి. ఇవి స్థానిక రైసు మిల్లుల వద్ద నుండే సప్లయి చేయించాలని, కిలో రేటు 67 పైసలకు మించకుండా చూడాలని, యిక్కడ అధిక ధరల నిరోధక అఖిల పక్ష సమితి ప్రతినిధి వర్గం ఆహార శాఖ మంత్రిని, పౌర సరఫరాల శాఖ కమిషనర్, శ్రీ గ్విన్‌ను కలుసుకొని ఒక మెమొరాండం ద్వారా కోరారు.

ఈ ప్రతినిధివర్గంలో ప్రధాన కార్యదర్శి శ్రీ టి. వెంకటేశ్వరరావు, శ్రీ పి. వి. రాఘవయ్య, (ఉపాధ్యక్షులు), శ్రీ పి. సీతావధి (అసిస్టెంటు కార్యదర్శి), శ్రీ ఎం. యు. భాస్కరరావు(కమిటీ సభ్యులు),ఉన్నారు.

ఇంకా ఎక్కువ షాపులు, ముఖ్యంగా పేదలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో ఏర్పాటు చేయాలని కూడా ఆ మెమొరాండంలో పేర్కొన్నారు.

స్థానిక అధికారులతో కూడ సంప్రదించి అవసరమైన చర్యలు తీసుకో గలమని శ్రీ గ్విన్ వాగ్దానం చేశారు.

ఆ మెమొరాండంలో చింతపండు, పప్పులు, నూనెలు, మిరపకాయలు మొదలగు నిత్య అవసర పదార్థాల సరఫరా, రేటు కంట్రోలు విషయమై కూడా యీ ప్రతినిధి వర్గం సూచించారు.అందుకు కమిషనర్ సహకారమిస్తూ పప్పులు, నూనెల విషయంలో మన రాష్ట్రం మిగులు రాష్ట్రం అయినా ఈరాష్ట్రంనుండియితరరాష్ట్రాలకుపోకుండా నిషేధించాలన్న మన రాష్ట్ర ప్రభుత్వ కోరికను కేంద్ర ప్రభుత్వం నిరాకరించిందని, అటువంటి నిషేధ అవకాశం ఉంటే తప్ప కంట్రోలు విధించే సావకాశం లేదన్నారు. ఏదైనా మరోసారి ప్రయత్నం చేస్తామన్నారు.

రాజ్యసభ నాయకుడుగా చాగ్లా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7—కేంద్ర విద్యా మంత్రి శ్రీ చాగ్లా ఇకపైకూడా రాజ్యసభనాయకుడుగా వుండగలరని తెలుస్తున్నది.

నూతన ప్రభుత్వం ఏర్పాటయినందున శ్రీ చాగ్లా నియామకం మళ్లీ జరుగుతుంది.

ప్రధాని త్వరలో లోకసభ నాయకుడుగా ఒకరిని పేర్కొంటూ సభాపతికి లేఖ వ్రాయగలరని అనుకొంటున్నారు.

రెండు సభల్లోనూ మంత్రులకు కేటాయించిన స్థానాలు వారి వారి పేర్ల అక్షరక్రమం ప్రకారం కేటాయిస్తారని కూడ భావిస్తున్నారు.

రాజ్యసభలో సభాపతి స్థానం పక్కనేగల స్థానాలలో సభా నాయకుడు శ్రీ చాగ్లా, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఆసీనులౌతారు. శ్రీమతి ఇందిర రాజ్యసభ సభ్యురాలు. రాజ్యసభలో కేంద్రమంత్రులు సంజీవరెడ్డి, పథకు మరో ముగ్గురు సహాయ మంత్రులు, నలుగురు ఉపమంత్రులు సభ్యులుగా వున్నారు.

ఫిబ్రవరి 14వ తేదీన ఉదయం 11గంటలకు పార్లమెంటు ఉభయ సభల సంయుక్త సమావేశంలో రాష్ట్రపతి ప్రారంభోపన్యాసం చేస్తారు.

రాష్ట్రపతి పువ్వాసం తరువాత ఒక గంటకు రెండు సభలు వేరు వేరుగా సమావేశమై శ్రీ శాస్త్రి మృతికి సంతాప సూచకంగా ఆ నాటికి వాయిదా పడతాయి.

ప్రతిసభలో రాష్ట్రపతి ప్రసంగంపై మూడు, లేక నాలుగు రోజులు చర్చ జరుగుతుంది. ప్రధాని చర్చకు సమాధానం చెబుతారు. పార్లమెంటులో అమె చేయబోయే తొలి ముఖ్య ప్రసంగం యిదే.

ఈసారి పార్లమెంటులో తాష్కెంట్ ప్రకటన, అంతర్జాతీయ వ్యవహారాలు, ఆర్థిక పరిస్థితి, ఆహార పరిస్థితి ప్రాముఖ్యతవహించినా భారత, పాకిస్తాన్ సంబంధాల గురించి ప్రత్యేక తీర్మానం ప్రవేశపెట్టే అవకాశం లేకపోలేదు.

ప్రధానితో కామరాజ్ చర్చలు

జైపూర్ కాంగ్రెస్ చర్చనీయాంశాలపై

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7—జైపూర్ కాంగ్రెస్ మహాసభలో చర్చకురానున్న విషయాలపై కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్, ప్రధాని ఇందిరతో, నేడు గంటసేపు చర్చించారు. ప్రధాని నివాసంలో ఈ సమావేశం జరిగింది.

రాష్ట్రాలలోని తిరుగుబాటు కాంగ్రెస్ వాదులు స్థాపించిన ఎట్టి సంస్థలనూ తాము గుర్తించబోమని, శ్రీ కామరాజ్ నే డిక్కడ పత్రికా విలేకరులతో చెప్పారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను నిలబెట్టే విషయమై పశ్చిమ బెంగాల్‌లోని తిరుగుబాటు కాంగ్రెసువాదులు ఏర్పరుస్తున్న కార్యకర్తల సమావేశం గురించిప్రస్తావించగా కాంగ్రెస్ అధ్యక్షులు తమ వ్యాఖ్య చేశారు.

కొన్ని ప్రశ్నలకు సమాధానమిస్తూ, ఎన్నికలకు అభ్యర్థుల సిఫార్సు చేసే అధికారం ప్రదేశ్ కాంగ్రెస్‌లు మాత్రమే వున్నదనీ ఇతరుల సిఫార్సులను కేంద్ర ఎన్నికలసంఘం గుర్తించదని ఆయన అన్నారు.

పశ్చిమ బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు శ్రీ అజయ్‌కుమార్ ముఖర్జీకి ఏ. ఐ. సీ. సీ. లో వున్న సభ్యత్వం ప్రదేశ్ కాంగ్రెస్ ఆయనను అధ్యక్ష పదవినుంచి తొలగించిన తర్వాత మురిగిపోయిందని ఆయన చెప్పారు.

కాంగ్రెస్ అధ్యక్షుని నేడు కలుసుకొన్న వారిలో శ్రీ పి. సుందరయ్య, బక్షీగులాం అహ్మద్, టి. పి. సింగ్, ఫక్రుద్దీన్ అహ్మద్, దుర్గాదాస్ ఖన్నా, దర్బారాసింగ్, రాజబహదూర్, బి. కె. కవుల్. ఎన్. కె. పాటిల్ దినేష్‌సింగ్ వున్నారు.

సౌదీ అరేబియాద్వారా పాకిస్తాన్‌కు ఆయుధాల సరఫరా

బ్రిటన్ అమెరికాలయత్నం: కైరో పత్రిక వెల్లడి

కైరో,ఫిబ్రవరి 7 : సౌదీ అరేబియాలో బ్రిటన్ అమెరికాలు ఇటీవల కుదుర్చుకున్న ఒప్పందంద్వారా సరఫరాచేసే 30 కోట్ల డాలర్ల ఆయుధ సామగ్రులు పాకిస్తాన్‌కు పరోక్షంగా అందజేయటానికి ఉద్దేశించినవి కావచ్చునని 'అరబ్ అబ్జర్వర్' అనే పత్రిక వెల్లడించింది.

ఆయుధాల సరఫరాకై పాకిస్తాన్‌చేస్తున్న అభ్యర్థనలను అమెరికా ఈ విధంగా తీరుస్తుండవచ్చునని దవుత్యవర్గాలవారు భావిస్తున్నట్లు ఈ పత్రిక పేర్కొన్నది

ఈ ఒప్పందంద్వారా సంపులున్న అపారమైన ఆయుధసామగ్రులు సౌదీ అరేబియా సైన్యానికి అనవసరమని ఈ పత్రిక వివరించింది.

ఈ ఆయుధాలను సౌదీ అరేబియాలోపలనే నిల్వచేసి తదుపరి పాకిస్తాన్‌కు తరలిస్తారని ఆ పత్రిక పేర్కొన్నది.

—:o:—

'ఆంధ్ర హెరాల్డ్' సంపాదకుని దరఖాస్తు

హైకోర్టు విధించిన శిక్షకు తలవొగ్గాలని సుప్రీంకోర్టు తీర్పు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7 : కోర్టు ధిక్కారం నేరంపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు విధించిన శిక్షకు తలఒగ్గేవరకు, ఆంధ్రా హెరాల్డ్ సంపాదకుడు వైద్యురమణారావు దరఖాస్తును విచారణకు స్వీకరించబోమని సుప్రీంకోర్టు నేడు నిర్ణయించింది.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు, దిగువ కోర్టులు ఎన్నికల ట్రిబ్యునల్‌ను కొన్ని వ్యాసాలను తన పత్రికలో ప్రచురించటంద్వారా ధిక్కరించినట్లుగా శ్రీ రమణారావుపై నేరం చేసినట్లు హైకోర్టు నిర్ణయించి 3 నెలల శిక్షతో పాటు రూపాయల జరిమానా విధించింది.

సుప్రీంకోర్టులో అప్పీలుకు అనుమతి కోరుతూ శ్రీ రమణారావు దరఖాస్తు పెట్టుకొన్నారు.

బొంబాయిలో ఘోర అగ్నిప్రమాదం

ఒక స్త్రీ సజీవ దహనం

బొంబాయి, ఫిబ్రవరి 7: మధ్య బొంబాయిలో యీ రోజు తెల్లవారగట్ల ఐదంతస్తుల భవనం ఒకటి అగ్ని ప్రమాదంలో దగ్ధమై పోయింది. ఈ ప్రమాదంలో అరవైయేళ్ల ఒక స్త్రీ చనిపోయింది. అగ్నిమాపక దళంవారు యిద్దరు గాయపడ్డారు.

ఈ మేడలో ఉన్న జనాన్ని బయటికి తీసుకువస్తుండగా ఒక ఉద్యోగిపై కాలుతున్న దూలం పడి గాయాలు తగిలాయి. ఈయనను లీలావతిలో చేర్చారు.

పై అంతస్తులలో ఉన్న వారిలో 33 మందిని అగ్నిమాపకదళంవారు కాపాడారు.

ఇటీవల కొన్ని ఏళ్లుగా వసతిభవనాలకు సంబంధించి యింత పెద్ద అగ్ని ప్రమాదం జరుగలేదని అగ్నిమాపకదళం వారన్నారు.

ఈ పట్టణంలోనే మరో చోట ఆరంతస్తుల భవనానికి నిన్న రాత్రి నిప్పంటుకొంది కాని అగ్నిమాపకదళం వారు రెండున్నర గంటలలో ఈ మంటను అదుపులోనికి తెచ్చారు.

మాస్కో నుంచి ఢిల్లీకి సుందరయ్య పయనం

మాస్కో, ఫిబ్రవరి 7 : మాస్కోలో శస్త్రచికిత్స, విశ్రాంతి అనంతరము, భారత అభివాద కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ పి. సుందరయ్య నేడిక్కడినుంచి ఢిల్లీకి బయలుదేరారు.

శ్రీ సుందరయ్య ఇక్కడ 5 నెలలు గడిపారు. వైద్య చికిత్స నిమిత్తం ఇచ్చిన పెరోల్ గడువు ఫిబ్రవరి 13తో ముగుస్తుంది.

—:o:—

కమ్యూనిస్టు చైనాలో అణుబాంబుల్లు

బ్రిటిష్ విదేశాంగమంత్రి వెల్లడి

లండన్, ఫిబ్రవరి 7 : కొద్దిపాటి రక్షణ మాత్రమే కలిగివున్న లక్ష్యాలపై అణ్వస్త్రాలను ప్రయోగించడానికితగినవిమానాలు కమ్యూనిస్టు చైనాకు ఇప్పుడున్నాయని బ్రిటిష్ విదేశాంగమంత్రి మైకేల్ స్టార్ట్ నేడు ప్రకటించారు.

ప్రజలకు నచ్చచెప్పటంద్వారా సమానత్వ సాధన జరగాలి

ప్రభుత్వం ఆలక్ష్యంతో కృషి చేస్తున్నదని ప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7 : ప్రజలలో సమానత్వం సాధించడానికి, సమానంగా పంపిణీ జరిగేటట్లు చేయటానికి ప్రభుత్వం కృషి చేయగలదనీ, అయితే ఈ లక్ష్యాలను ప్రజలపై రుద్దటంకంటే వారికి నచ్చజెప్పి అమలుపరిచేయటమే ముఖ్యమని ప్రధాని ఇందిరాగాంధి అన్నారు.

భారత ప్రచార కార్యకలాపాల పరిశోధనా సంస్థలో శిక్షణపొందిన వారి సమావేశంలో శ్రీమతి ఇందిర ప్రసంగిస్తూ ప్రజల ఆలోచనా ధోరణిలో మార్పును బోధనద్వారా, నచ్చచెప్పటంద్వారాను గొనిరావచ్చునని అన్నారు.

ప్రచార కార్యకలాపాలలో దేశలము ప్రభుత్వ విధానాలను ప్రచారం చేయవలసిన అగత్యంలేదనీ కొత్త భావాలను ప్రజలు ఆమోదించేటట్లు చేయవచ్చునని ప్రధాని అన్నారు.

కొన్ని శతాబ్దాలుగా భారతదేశంలో ఎట్టి ప్రగతి సాధింపబడలేదు. శాస్త్రవిజ్ఞానంలో దేశం వెనుకబడి ఉన్నది.

ప్రస్తుతం భారత శాస్త్రజ్ఞులు చేస్తున్న గణనీయమైన కృషి ప్రజల మెప్పు విశేషంగా పొందకపోవటం తమకు ఆశ్చర్యం కలిగిస్తున్నదని ప్రధాని అన్నారు. ప్రజలలో ఆసక్తి విశేషంగా పెంపొందించవలసిన తీవ్ర కృషి జరగాలి. ప్రచార కార్యకలాపాలు నిర్వహించేవారి బాధ్యత ఇది అని శ్రీమతి ఇందిర అన్నారు.

అంతకుముందు ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని విద్యార్థి పత్రికా రచయితల బృందంలో ప్రధాని ప్రసంగిస్తూ యదార్థ విషయాలను ప్రజలకు తెలిసేటట్లు చెప్పటం ఎంతో ముఖ్యం అని అన్నారు.

—:o:—

లోకసభ నాయకుని నియామకం

ప్రధానితో కామరాజ్ చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7 : కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నేటిరాత్రి శ్రీమతి ఇందిరాగాంధిని తిరిగి కలుసుకున్నారు. నేడు వీరు కలుసుకోటానికి రెండవ పర్యాయం. లోకసభ నాయకుని నియామకంపై వారు చర్చించారని తెలుస్తున్నది. ఈ చర్చలలో శ్రీ నందా, శ్రీ చవాన్‌కూడా పాల్గొన్నారు.

—:o:—

మైసూరుచే 3 వికెట్లకు 58 పరుగులు

బెంగుళూరు, ఫిబ్రవరి 6 : ఇచట జరుగుతున్న రంజిట్రాఫీ సెమి ఫైనల్స్ పోటీల నేటి ఆట విరామ సమయానికి మైసూరు జట్టు తమ రెండవ ఇన్నింగ్సులో 3 వికెట్ల నష్టానికి 58 పరుగులు చేసింది. అంతకు ముందు రాజస్థాన్ తమ మొదటి ఇన్నింగ్స్‌లో 401 పరుగులు చేశారు.

—:o:—

సిమ్లా, ఫిబ్రవరి 7: హిమాచల్ ప్రదేశ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా శ్రీ వి. విశ్వనాథన్ నేటి ఉదయం ప్రమాణ స్వీకారం చేశారు.

కొండజాతి ప్రజల సంక్షేమానికితీవ్రకృషి

అస్సాం గిరిజనుల సభలో ప్రధాని ఇందిర హామీ

కుంజాన్, (అస్సాం) ఫిబ్రవరి 7—అస్సాం కొండజాతి వారి సమస్య గురించి భారత ప్రభుత్వానికి దుర్ణంగా తెలుసునని, కొండప్రాంతం ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం అన్ని శాయశక్తులా కృషి చేయగలదని ప్రధానిమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నిన్న ఇక్కడ హామీ ఇచ్చారు.

అఖిల అస్సాం గిరిజాతి మహాసభలో శ్రీమతి ఇందిర ప్రసంగిస్తూ, భారతదేశం వివిధ సంస్కృతులు, విభిన్న జీవితాలుగల ప్రజల దేశమని, ఈ భిన్నత్వం ఉన్నప్పటికీ పూర్తిగా సమైక్యంతో ఉండడం అవసరమని ఉద్బోధించారు.

దేశం ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నదని, చర్చల ద్వారా, మంతనాల ద్వారా ఈ సమస్యల పరిష్కారానికి ప్రజలు ప్రయత్నించాలని ఆమె అన్నారు.

ఈ సభలో దాదాపు పదివేలమంది కొండజాతి ప్రజలు పాల్గొన్నారు. టిస్పూకియా సభలో 12 మంది మరణించినందుకు సమావేశంవారు తమ సంతాపాన్ని తెలియజేశారు.

ఫిబ్రవరి 15 న రాజస్థాన్ కొత్త ముఖ్యమంత్రి ఎన్నిక

జైపూర్, ఫిబ్రవరి 7: శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా వారసుని ఎన్నుకునే నిమిత్తం రాజస్థాన్ కాంగ్రెస్ శాసన సభాపక్షం ఫిబ్రవరి 15 వ తేదీన ఇక్కడ సమావేశమవుతున్నది.

ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శులు యిరువురూ నేడు కాంగ్రెస్ శాసనసభ్యులకు తమ నిర్ణయాన్ని తెలియజేస్తూ ఒక నోటీసునుపంపారు. ముఖ్యమంత్రిపదవికి రాజీనామా యివ్వవలసిందిగా శ్రీమోహన్‌లాల్‌సుఖాడియా తన పంపిడితను వ్యక్తం చేశారని, అందుచేత కొత్తనాయకుని ఫిబ్రవరి 15 వ తేదీన ఎన్నుకోవాలని నిర్ణయం తీసుకోనడం జరిగిందని ఆ నోటీసులో వివరించారు.

రాజస్థాన్ ముఖ్యమంత్రి పదవికి బాలకృష్ణకౌల్ పోటీ చేసే సూచన

జైపూర్, ఫిబ్రవరి 7—రాజస్థాన్ ఆర్థిక మంత్రి శ్రీ బాలకృష్ణకౌల్, రాష్ట్ర శాసన సభ కాంగ్రెస్ నాయకత్వానికి పోటీచేయవచ్చునని అభిజ్ఞవర్గాలవారు నే డిక్కడ తెలిపారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా, తమ పదవికి రాజీనామా ఇచ్చి జైపూర్‌లో ఏ. ఐ. సి. సి. సమావేశ అయిన పిదప పార్టీ ప్రధాన కార్యదర్శి పదవి స్వీకరించనున్నారు.

పత్రికా విలేకరుల ప్రశ్నలకు జవాబిస్తూ, నాయకత్వానికి అందరికీ ఆమోదకరమైన సులోకపేరు సూచింపబడితే తాము పోటీనుంచి విరమించగలమని శ్రీ కౌల్ తమతో చెప్పారని, శ్రీ సుఖాడియా అన్నారు.

ఆహ్లాదకరమైన సువాసన

మైసూరు చందన తైలము ప్రపంచములో కెల్ల శ్రేష్ఠమైనది శ్రేష్ఠతకు ప్రపంచములో అగ్రస్థానము పొందినది.

మైసూరు ప్రభుత్వపు సీలు మరియు లేబిల్ గల ఒరిజినల్ కంటెయినర్లలోనే వున్న అసలైన చందన తైలమును తీసికొనండి.

★

ది మైసూరు గవర్నమెంటు శాండల్ వుడ్ ఆయిల్ ఫ్యాక్టరీ మైసూరు.

విమానం అదృశ్యం

(1వ పేజీ తరువాయి)

గాయి. అయితే వాతావరణం సరిగా లేనందువల్ల ఆ ప్రయత్నాలు విరమించబడినవి.

శ్రీనగర్‌లోని దామోదర్ విమానాశ్రయంలో 11—24 గంటలకు ఈ విమానం బయలుదేరింది. 16 నిముషాలలో ఈ విమానానికి విమానాశ్రయంలో సంబంధం తెగిపోయింది. విమానం బయలుదేరే సమయంలో విమానాశ్రయంపై దట్టంగా మేఘాలు వున్నాయి. సంబంధాలు తెగిపోయిన సమయంలో ఆ విమానం 9500 అడుగుల ఎత్తులో జబీల్ కనుమపై ప్రయాణం చేస్తుంటుందని అనుకొంటున్నారు. ఈ కనుమపై మామూలుగా ఎప్పుడూ మంచు దట్టంగా వుంటుంది. 11—40 గంటలకు ఈ విమానం పోదకుడు విమానాశ్రయం అధికారులతో ప్రసంగిస్తూ తాము మరో రెండు నిముషాలలో కనుమదాటి పోగలమని అన్నారు.

ఈ విమానం జమ్మూ విమానాశ్రయానికి 12 గంటలకు చేరవలసి వున్నది. జమ్మూ విమానాశ్రయంలో రాష్ట్ర ముఖ్య మంత్రి సాదిక్ ఈ విమానంలో ఎక్కవలసి వున్నది.

1950 మొదట్లో ఈ కనుమ ప్రాంతంలో విమాన ప్రమాదం జరిగింది.

కాశ్మీరు లోయ వైపున జబీల్ కనుమదగ్గిర ఈ విమానం కొరకు నేటి సాయంత్రం గాలించారు.

రేపు హెలికాప్టర్లలో గాలింపు తిరిగి ప్రారంభమవుతుంది.

విమాన ప్రయాణికులలో కాశ్మీరు విశ్వవిద్యాలయం ప్రో వైస్ చాన్సలర్ జి.ఎముక్తార్ జమ్ము—కాశ్మీరు గనుల సంస్థకు అధ్యక్షులైన దారు మహతీదర్, రవాణా కమిషనర్ బక్షీ మనోహర్‌లాల్, క్షయ నివారణ డాక్టర్ పాఫిజల్లా వున్నారు.

శ్రీనగర్—జమ్ము—అమృతసర్- ఢిల్లీ మార్గంలో ఈ విమానాన్ని నడపటం గత నవంబరులోనే ప్రారంభించారు. అంతకు ముందు ఈ మార్గంలో డకోటా విమానం ప్రయాణం చేసేది. ఆకాశం మేఘావృతం అయివున్నప్పుడు డకోటా విమానం ప్రయాణం చెయ్యలేదు కాబట్టి ఈ విమానాన్ని ప్రవేశపెట్టారు. ఇంతవరకు నిర్విఘ్నంగా విమాన యానం కొనసాగుతునే వున్నది.

శ్రీనగర్ జమ్ము మధ్య నేడు అదృశ్యమైపోయిన విమానంలో ప్రయాణం చేస్తున్న వారి పేర్లు : (1) శ్రీ జాన్‌ఎస్‌నాల్ (స్వీడన్ దేశీయుడు) (2) శ్రీ బి.ఎల్. జైన్ (3) శ్రీమతి రజియావాని (4) శ్రీ మాల్కర్ జహూర్, (5) శ్రీ మహమ్మద్ సఫ్రూల్, (6) శ్రీ కూకర్ (జర్మనీ దేశీయుడు) (7) శ్రీ డి.ఎన్. తన్కా (8) శ్రీ కె.ఎన్. మంగల్ (9) శ్రీ ఎం.ఆర్. భల్లా, (10) శ్రీ అజిత్ ఉదోడన్ (11) డి.పి. మలోత్రా (12) శ్రీ కె.డి.మెహతా, (13) శ్ర

అంతర్వేది పుణ్యక్షేత్రానికి మంచినీరు, రహదారి వసతి

త్వరలోనే ఏర్పాటు చేయగలమని పంచాయతీరాజ్ శాఖామంత్రి హామీ

నరసాపురం, ఫిబ్రవరి 7: అంతర్వేది పుణ్యక్షేత్రానికి త్వరలోనే మంచినీటి సరఫరా, రహదారి సౌకర్యాలను ఏర్పాటు చేయగలమని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖామంత్రి శ్రీ లక్ష్మీనరసయ్య యీ మధ్య అంతర్వేదిలో జరిగిన సభలో మాట్లాడుతూ హామీ ఇచ్చారు.

అంతర్వేదికి వచ్చిన యాత్రికుల నిమిత్తార్థం భవనముల నిర్మాణమునకుగాను తిరుమల తిరుపతి దేవస్థాన సహాయ నిధి నుండి 1 లక్ష రూపాయలు మంజూరు చేసేందుకు తప్పక ప్రయత్నిస్తామని తిరుపతి దేవస్థానం బోర్డు అధ్యక్షుడు శ్రీ గాదిరాజు జగన్నాథరాజు చెప్పారు.

ప్రతి సంవత్సరం పుష్య శుద్ధ ఏకాదశి నుండి పౌర్ణమి వరకు అంతర్వేదిలో తిరునాళ్లు వైభవంగా జరుగుతాయి. లక్షలాది యాత్రికులు ఏకాదశి నాడు రాత్రి జరిగే కళ్యాణ మహోత్సవానికి దేశంలోని నాలుగు మూల ప్రాంతాల నుండి విచ్చేసే స్వామిని దర్శిస్తుంటారు.

ఈ సంవత్సరం జరిగిన కళ్యాణ మహోత్సవానికి తిరుపతి దేవస్థానం బోర్డు చైర్మన్ శ్రీ గాదిరాజు జగన్నాథరాజు పంచాయితీ రాజ్ మంత్రి శ్రీ ఎం. ఎస్. లక్ష్మీ నరసయ్య పరిశ్రమల శాఖామంత్రి డా. ఎం. చెన్నారెడ్డి ప్రభృతులు విచ్చేశారు.

ఉప్పులూరు వాస్తవ్యులు శ్రీ యర్రబంధరరావు మహారు 12 వేల రూ. లతో నిర్మించిన "ధర్మ నిలయం"కి మంత్రి శ్రీ లక్ష్మీ నరసయ్య ప్రవేశోత్సవం చేశారు. పభకు శ్రీ గాదిరాజు జగన్నాథరాజు అధ్యక్షత వహించారు. లక్షలాది యాత్రికులు విచ్చేసే యీ మహా పుణ్యక్షేత్రానికి రహదారి సదుపాయములు గాని, మంచినీటి వసతులు గాని లేవని ప్రభుత్వం అందుకు అవసరమైన శ్రద్ధ తీసికొని యాత్రికులకు సదుపాయములు కల్గించ వలసిందని శ్రీయుతులు రుద్రదండరాజు రామలింగరాజు, బంటు భాస్కరరావు, రాజాబహద్దూర్ కృష్ణంరాజు, మంత్రులకు విన్నవించారు.

శ్రీ మద్దూరి వారాయణరావు 'రామదాసు చిత్రాభినయం' ప్రదర్శించారు. దేవదాయ ధర్మాదాయ అసిస్టెంటు కమీషనరు దేవాలయ ప్రాంగణ అభివృద్ధిని వివరించారు.

అంతర్వేది మహాక్షేత్రము గురించి చెప్పుకొనుటయే గాని తాత్సారము తీసికొనియుండలేదని, యిటువంటి మహాక్షేత్రానికి మంచినీటి సదుపాయం గాని, రహదారి సౌకర్యం గాని లేక పోవటం చాలా బాధకరమైన విషయంగా ఉన్నదని అతి త్వరలో ఈ క్షేత్రానికి కావలసిన మంచినీరు, రహదారి సౌకర్యాలు ఏర్పాటు చేయగలమని పంచాయితీ రాజ్ శాఖా మంత్రి శ్రీ లక్ష్మీ నరసయ్య వాగ్దానం చేశారు.

సుమారు 35 వేల రూ. లతో దేవస్థానం తోట్లు నిర్మించిన శ్రీ స్వామివారి రథానికి శ్రీ జగన్నాథరాజు ప్రారంభోత్సవం చేశారు. రథయాత్రకు సుమారు 2 లక్షల మంది యాత్రికులు విచ్చేశారు. (స్వ. వి)

—o:o—

ఏనుగుకోపం

తిరుచూరులో సంఘటన

తిరుచూరు, ఫిబ్రవరి 6: ఇక్కడి పడక్కు వాధన్ దేవళం ఆవరణలో చెట్టుకు కట్టి వేసిఉన్న ఒక ఏనుగు గొలుసు తెంచుకొని మావటివానితో సహా పరుగెత్తటం మొదలెట్టింది. దానితో గంటసేపు భక్తులెవరూ దేవాలయంలోకి ప్రవేశించటానికి వీల్లేకపోయింది.

ఏనుగు దేనివలనో చాలా బాధపడుతూ ఉంటే, ఇంజెక్షను చేస్తున్నారు. ఇంకా పూర్తిగా మూతిమీదు ఎక్కించకుండానే, మాది యింకా శరీరంలో ఉండగానే, గొలుసు తెంచుకొని ఉగ్రంగా, పరుగులిడింది.

అదిబయటపడకుండాను, ఆపంగలెలియని వారు లోపలకు రాకుండాను నాలుగు ద్వారాలు బంధించివేశారు. ఏనుగును పట్టి శాంతపరిచిన తరువాత మూతినిలాగివేశారు.

పట్టి దేవాలయంలోకి బయటివారు ప్రవేశించటానికి వీలుకల్గించేందుకు గంట పైగా పట్టింది.

—o:o—

శ్రీ వి. డి. సావర్కార్ ఆరోగ్యం

బొంబాయి, ఫిబ్రవరి 6 : సుప్రసిద్ధ విప్లవ దేశభక్తుడు, హిందూమహా సభ నాయకుడు అయిన శ్రీ వి. డి. సావర్కార్ నేడు మంచిస్థితిలో వున్నట్లున్నారు. కాని యింకా నీరస స్థితిలోనే ఉన్నారు. వారి పుత్రుడు, అయిన స్థితి యథాప్రకారంగానే ఉన్నదని నేటి రాత్రి తెలియ చేశారు.

గురుగోవింద్ సింగ్ పవిత్ర అవశేషాలు

ప్రదర్శన రైలు సెప్టెంబరులో దేశం అంతా తిరిగే ఏర్పాటు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6 : గురుగోవింద్ సింగ్ పవిత్ర అవశేషాలు, వారికి సంబంధించిన చారిత్రక ప్రాముఖ్యంగల యితర వస్తువులు, సెప్టెంబరులో ఒక ప్రదర్శన రైలులో దేశం అంతా తిప్పటం జరుగుతుందని, నిన్న రాత్రి పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ రామ్‌కిషన్, ఒక బహిరంగ సభలో తెలియ చేశారు.



విజయవాడ గాంధిపర్వతం మీద "గాంధి—మనము" అన్న చిత్రప్రదర్శనకు 6 వ తేదీన శ్రీ ఆర్. ఆర్. దివాకర్ ప్రారంభోత్సవం చేశారు. ఈ చిత్రంలో త్రిపురనేని రామస్వామి, మాగంటి బాపినీడు. డా. వెంపటి సూర్యనారాయణ, జి. యస్. రాజు, డా. కె. యల్. రావు, జి. యస్. మేర్కోటే ప్రభృతులను చూడవచ్చు. ఎడమప్రక్క గాంధి—మనము అన్న చిత్రప్రదర్శనలో కొన్ని గాంధి చిత్రాలు

తొమ్మిదవ అఖిలభారతపశులాఖ ఉద్యోగులసంఘం వారు విజయవాడలో సభజరుపుతున్న సందర్భంలో ఆధ్యక్షుడుశ్రీయుత కె. జి. బోస్ ప్రసంగిస్తున్నదృశ్యం

తాష్కెంట్ ఒప్పందం

పాక్ ప్రతిపక్షాల నిరసన తీర్మానం

అత్యవసరస్థితి తొలగించాలని విజ్ఞప్తి

లాహోర్, ఫిబ్రవరి 6: పాకిస్తాన్ ప్రతిపక్షాలు నాలుగు నేడు తాష్కెంట్ ఒప్పందం పై తమ నిరసనను ప్రకటించాయి.

కాశ్మీర్ విషయంలో ప్రజలలోగల అభిప్రాయమును గణనలోకి తీసుకోకుండా అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ యీ ఒప్పందం పై 'నిర్యుద్ధాని' కి అంగీకరించ్నూనందుకాలు చేశారని యిక్కడొక సమావేశంలో యీ నాలుగు ప్రతిపక్షాలు ఒక తీర్మానం చేశాయి. ఈ సమావేశానికి 700 ప్రతినిధులు, ప్రతినిధులు వచ్చారు. ఆ తీర్మానంలో వారు పాకిస్తాన్‌లో కాశ్మీర్‌పై భారత్‌తో జరిగిన పోరాట సమయంలో విధించిన అత్యవసర స్థితిని తొలగించాలని వారు కోరారు.

ప్రాతినిధ్యాలు, అవామీలీగ్, 'నిజామ్-ఇస్లాం' జామాయితి ఇస్లాం' ముస్లింలీగ్ మండలినుంచి యీ సమావేశానికి హాజరైనాయి.

పశ్చిమ పాకిస్తాన్ ప్రభుత్వంచే నిషేధం

అత్యవసర పరిస్థితి క్రింద దేశంలో సభలు పూరేగింపులు నిషేధింపబడి ఉన్నాయి కనుక తాష్కెంట్ ఒప్పందం విరుద్ధమనగా ప్రతిపక్షాలు జరుపుతున్నసమావేశ వార్తలు ప్రకటించరాదని, పశ్చిమ పాకిస్తాన్ ప్రభుత్వం నేడు నిషేధించింది.

ప్రతిపక్షాలు తాష్కెంట్ ఒప్పందాన్ని ఖండిస్తూ ప్రజలను, వారి అభిమతాన్ని వంచనచేయకుండా దేశ ప్రతిష్ఠకు భంగకరంగా యీ ఒప్పందం జరిగిందని పేర్కొన్నారు.

అయితే పాకిస్తాన్‌లో పెద్ద ప్రతిపక్షాలయిన జాతీయ అవామీ పార్టీ, జాతీయ డెమోక్రాటిక్ ఫ్రంట్, రెండూ కూడా యీ సమావేశాన్ని తప్పించుకుని ప్రభుత్వ వ్యతిరేకతను వ్యక్తం చేయలేదు. పైగా ప్రభుత్వం ప్రఖ్యాత వ్యక్తులు తాష్కెంట్ ఒప్పందానుగుణంగా చేస్తున్న ప్రచారంప్రతిపక్షం వ్యతిరేకతను ఉధృతం కానివ్వడమే లేదు.

—o:o—

వారణాసి విద్యార్థులు పోలీసుల సంఘర్షణ

ప్రత్యక్ష పరిశీలనకై రాష్ట్ర హోంమంత్రి పయనం

లక్నో, ఫిబ్రవరి 6 : ఉత్తర ప్రదేశ్ మంత్రి శ్రీమతి సుచేతా కృపలాని, తనమంత్రి మండలిలో సీనియర్ సభ్యులైన రెవిన్యూ మంత్రి శ్రీ హుకుంసింగ్‌ను, వారణాసిలో విద్యార్థుల పోలీసుల సంఘర్షణ గురించి ప్రత్యక్ష సమాచారం సేకరించ వలసిందిగా పంపించారని తెలుస్తోంది.

నేటి నాగరికత

విజయవాడ, ఫిబ్రవరి 6 : సంపన్న దేశాలు వర్తమాన దేశాలకు ఎక్కువ పట్టితో ఋణాలను ఇవ్వడం నేడు నాగరికతగా మారినదని కేంద్ర నీటి పారుదల, విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి డాక్టర్ కె.ఎల్. రావు నేడిక్కడ తపాలా సిబ్బంది సంఘం మహాసభలో అన్నారు.

కొత్తగా తయారైన గర్భ నిరోధక మాత్రలు

అమెరికా ప్రభుత నిషేధం

వాషింగ్టన్, ఫిబ్రవరి 7 : మెర్క్‌షార్ప్ అండ్ డోహ్మ్ కంపెనీ, ప్రయోగాత్మకంగా తయారుచేసిన గర్భనిరోధక మాత్రలను ఎవ్వరూ ఉపయోగించరాదని, అమెరికా ప్రభుత్వం నిషేధపు ఉత్తరువులు జారీచేసింది. ఈ మాత్రలు తుంకాలకువాడగా, వాటికిరోమ్ముపై పుట్టుకురువు వ్యాధి లక్షణాలు కనపడినట్టు పేర్కొంటున్నారు.

ఈ మాత్రలను ప్రయోగాత్మకంగాలప్పుడే 340 మంది స్త్రీలు సేవించటం జరిగింది. వారికి కలిగే పరిణామాలను పరిశీలిస్తున్నారు.

—o:o—

జైపూర్, ఫిబ్రవరి 7: నాల్గవ ప్రణాళికా కాలంలో దేశంలోని గ్రామీణ ప్రాంతాలలో 10 వేల క్రీడా కేంద్రాలను ఏర్పాటు చేస్తారు.

రంజీ ట్రోఫీ క్రికెట్ :

విజయ మంజ్రేకర్ సెంచరీ: రాజస్థాన్‌కు 7 వికెట్లకు 401 పరుగులు

బెంగళూరు, ఫిబ్రవరి 7 : రంజీ ట్రోఫీ క్రికెట్ సెమీఫైనల్స్‌లో రాజస్థాన్ జట్టు నేడు తన మొదటి ఇన్నింగ్స్ టీ విరామ సమయానికి ఏడు వికెట్లు నష్టానికి 401 పరుగులు సాధించింది. విజయ మంజ్రేకర్ సెంచరీ కొట్టాడు.

టి పరామ సమయానికి విజయమంజ్రేకర్ 175 పరుగులు తీసి ఆవుటయ్యాడు. హనుమంతసింగ్ నేడు రెండు పరుగులు మాత్రం తీసి ఆవుట్ అయ్యాడు.

మైసూరుజట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 397 పరుగులకు ఆలౌట్ అయింది. రాజస్థాన్ జట్టు ఈ స్కోరును సునాయాసంగా అధిగమించింది.

వెస్టిండీస్ జట్టు భారత్ పర్యటన సమస్య

కింగ్‌స్టన్, ఫిబ్రవరి 7: 1966—67లో వెస్టిండీస్‌జట్టు భారతదేశంలో పర్యటించడం కోసం సమంజసమైన మేరకు విదేశీ నారక ద్రవ్యాన్ని కేటాయించాలన్న క్రికెట్ కంట్రోలుబోర్డు విజ్ఞప్తిని బలపరచడానికి అఖిల భారత క్రీడాసంస్థల నిర్ణయించింది. వెస్టిండీస్‌జట్టు మద్రాసు, బొంబాయి, కలకత్తా ఢిల్లీలలో మొత్తం నాలుగు టెస్టులలో పాల్గొనాలన్న సూచనను కూడా మండలి బలపరిచింది.

ఎం. సి. సి. తో ఆడే న్యూజిలాండ్ జట్టు

అక్లాండ్, ఫిబ్రవరి 7: క్రైస్ట్ చర్చిలో ఫిబ్రవరి 25 వ తేదీనుంచి ఎం. సి. సి. జట్టుతో జరిగే మొదటి క్రికెట్ టెస్టులో పాల్గొనే న్యూజిలాండ్‌జట్టు పేర్లను రేపు ఆదివారంనాడు ప్రకటిస్తారు.

సిడ్నీ ఫిబ్రవరి 7: ఎం. సి. సి. జట్టు నేడిక్కడ మొదటి ఇన్నింగ్స్‌లో 320 పరుగులంతే, అవుట్ కావడం 'ఫాలో ఆన్' ఆడవలసివచ్చింది. ఎం.సి.సి.జట్టు రెండవ ఇన్నింగ్సులో 271 పరుగులు తీసింది.

న్యూసౌత్‌వేల్స్‌జట్టు, అంతకు ముందు మొదటి ఇన్నింగ్స్‌లో 488 పరుగులు చేసింది.

స్థానిక అవసరాలు తీరిన తర్వాతనే ధాన్యం ఎగుమతి

ప్రభుత్వానికి గుంటూరు జిల్లా కాంగ్రెస్ విజ్ఞప్తి

గుంటూరు, ఫిబ్రవరి 7 : గుంటూరు జిల్లా కాంగ్రెసు కార్య నిర్వాహక వర్గ సమావేశము, గుంటూరులో శ్రీ కొండా నారపరెడ్డి అధ్యక్షతన యిటీవల సమావేశమైంది.

ఈ సంవత్సరములో ఏర్పడిన వర్షాభావ పరిస్థితుల వలన, మెట్ట ప్రాంతములలోను యితర ప్రాంతములలో, మెట్ట భూములు పంటలు లేక విపరీత నష్టమునకు గురి కావలసి వచ్చింది. ప్రస్తుత పరిస్థితులలో మన జిల్లాలో మెట్ట ప్రాంతాలలో ఆహార ధాన్యాల సరఫరా అత్యవసరమై యున్నది. చిరుధాన్యల సరఫరా యున్ను అవసరమయిన గోధుమలను సప్లయి చేయుటకు జిల్లాలో తరుగు ప్రాంతములలో కావలసిన అవసరములను దృష్టి యందుంచుకొని ప్రభుత్వము జిల్లా అవసరములను తీర్చి మిగతా ఆహార ధాన్యములను మాత్రమే ఇతర ప్రాంతాలకు రవాణా చేయుటకు ఏర్పాటు చేయవలసినదిగా యీ సమావేశంలో ఏకగ్రీవముగా తీర్మానించింది.

నిత్య జీవితావసర వస్తువుల ధరలు ప్రభుత్వము సత్వర చర్యలు తీసుకొనాలని కూడా కోరారు.

1966 జూలైలో నాగార్జునసాగరు క్రింద ప్రభుత్వము నీటిని సరఫరా చేయుటకు నిర్ణయించినది. తమతమ భూముల మరమ్మతులు వగైరా అవసరములకు కావలసిన బుణములను భూమితనఖా బ్యాంకుల ద్వారా మంజూరు చేయుచుకొని ప్రత్యేకముగా పర్చాడు, సర్వరాయపేట సత్తెనపల్లి, గుంటూరు తాలూకా రైతాంగం వారి వారి భూములను సత్వరముగా పంటలకు లాయికీ అయేలాగున సాగుకు తీసికొని వచ్చి అధిక ఆహార ఉత్పత్తికి తోడ్పడి గోరుతూ తీర్మానించడమైనది.

గుంటూరు జిల్లాలో మురుగు పారుదల సౌకర్యముల నొన గూర్చుటకు లోగడనే దాని కవసరమైన పరిశీలన చేసి ఒక ప్రత్యేక డివిజను ఏర్పరచి ఇందుకుగాను ప్రభుత్వము సుమారు నలుబది లక్షల రూపాయలను కూడా మంజూరు చేశారు. కాని యీ మొత్తమును సాంతముగా ఖర్చు పెట్టుటకు కూడా అందు వియమించబడి నిబ్బంది తగు చర్యలు తీసికొనక పోయినందుకు మన విచారమును తెలుపుట యేగాక డెల్టాలో మురుగునీటి ప్రణాళికలను రూపొందించి అవసర చర్యలను తీసికొనుటకు, మిత్రా కమిటీకి నివేదిక కూడా సమర్పించబడినందున, యిప్పటికైనను మంజూరు కాబడిన పూర్తి మొత్తమును సాంతముగా వెచ్చించి, జిల్లాలో గల మురుగు నీటి ప్రణాళికలను యీ సంవత్సర కాలములోనే పూర్తి చేయించవలసినదని ప్రభుత్వమును కోరుతూ తీర్మానించారు.

ఈ సంవత్సరము మంజూరు కాబడిన రసాయనిక ఎరువులు జేవనము దాళవ పంటకు మాత్రము సరిపోవునట్లగ మంజూరు కాబడినట్లు తెలియుచున్నది. దాళవ సమ్ముద్ర ప్రాంతములలోనున్న భూములలో ప్రత్యేకంగా రాగి, చోడులు వగైరా ఆహార ధాన్యాలు, కూరగాయల తోటలకు అవసరమయిన పంటలకు కూడా కావలసిన రసాయనిక ఎరువులను తక్షణమే మంజూరు చేసి, సరఫరా చేయించమని జిల్లా రసాయనిక ఎరువుల సంఘమును కోరుతూ మరో తీర్మానం చేశారు.

అక్టోబరు 2న శాస్త్రి స్మారకి ప్రసంగాలు

ఆర్థిక సమస్యలపై ఏర్పాటు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7: ప్రతి సంవత్సరమూ అక్టోబరు రెండవ తేదీన, శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, స్మృతి చిహ్నంగా, వర్తమాన ఆర్థిక సమస్యలపై ప్రసంగాలు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ పరిశీలన సంస్థ నిర్ణయించింది.

పత్రికా పత్రికాలపై జరిగిన సదస్సులో ఈ నిర్ణయాన్ని ప్రకటిస్తూ, ఢిల్లీ విశ్వవిద్యాలయంలోని ఆర్థిక శాస్త్ర విభాగ విభాగాధ్యక్షులు డాక్టర్ కె. ఎన్. రాజ మొదలగు మూడు ప్రసంగాలు చేస్తారని, సంస్థ అధ్యక్షులు శ్రీ ఎస్. ఎస్. ఖేరా చెప్పారు.

ఈసంవత్సరం ప్రసంగాలు ఢిల్లీలో జరుగుతవనీ, తర్వాత సంవత్సరాలలో ఇతరచోట్ల జరుగవచ్చునని, సంస్థ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎ. వి. రామనాథం చెప్పారు.

కేసరలోరామ లింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 5 : మేడ్చల్ మండలిలోని కేసర గ్రామంలో ఈ 14వ తేదీ నుంచి 21 తేదీ వరకు శ్రీ రామ లింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు జరుగుతాయి.

ఈ సందర్భంలో మేడ్చల్, హాయత్‌నగర్, భోంగీర్ పంచాయితీ సమితులు అభివృద్ధి కార్యక్రమాలను వివరించే ప్రదర్శికా ప్రదర్శనాన్ని 16వ తేదీ నుంచి 21వ తేదీ వరకూ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాయి. అటల పోటీలు, పశు ప్రదర్శనలు, శిశు ప్రదర్శనలు కూడా ఏర్పాటు అవుతాయి.

ఉత్సవాలు జరిగినన్ని రోజులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. యాత్రికులకు మంచినీటి సరఫరా, వసతి సదుపాయాలు కల్పించేందుకు పెద్ద పెట్టున ఏర్పాట్లు జరుగుతున్నాయి. లోగడ రంగారెడ్డి సంస్థానం నిజాంద్రాబాద్, తాండూరు, ఘట్‌కేసర్‌ల నుంచి కేసరగుట్టకు ఆరు బస్సులు నడపడానికి అంగీకరించింది.

బాగుపడండి

జీవితంలో సైకిళ్ళు, టార్చీకి మీరు వెంటనే తెలుసుకోవలసినవి ఎన్నో ఉన్నాయి. ఈ సేవ, ఏలూరు, ఆంధ్రకు కార్డు వ్రాసి తమిరాలన్నీ మీకు ఉచితంగా పంపబడును.

సమగ్ర సమన్వయత

సత్వర షేవింగు

ఎంతో పరిశుభ్రము...ఎంతో పొదుపు!



పామోలివ్ షేవ్ స్టిక్—పామోలివ్ షేవ్ స్టిక్ ఎంతో శుభ్రత తరచుగా అరుదుగను, దానితో గడ్డము తడవకుండా ఉంచే మరుగు పమ్ముతూ వస్తుంది. ఒక స్టిక్‌తో మీరు మెత్తటి నురగ పుంజేలా త్వరితముగా తాలా సార్లుగను గడ్డము చేసుకోగలరు!

పామోలివ్ షేవింగ్ బ్రష్—పామోలివ్ షేవింగ్ బ్రష్—స్టాండర్డ్ రేట్ రీలింగ్ బ్రష్లలో ..సుదీర్ఘకాలం నిల్వగల బ్రష్!

అపారమైన మంచి సురుగు... వ్యయము స్వల్పము...

ఏనామా బ్లేడ్‌లు



శుభ్రంగా
మెత్తగా
క్షవరం చేయును

ఏనాటి-కా-నాడు పొదుపు

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd. by S. Radhakrishna at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3 Editor: S. Sambhu Prasad. Phone: Vijayawada 2667, 2660